# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 20, మే 2025 | 16 పేజీలు


## డెంగ్యూ ప్రబలకుండా పారిశుధ్య పనులు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలి**




2లో...



# కొండగట్టు అంజన్న జయంతికి వేళాయె

**ఈ నెల 22 వరకు హనుమాన్ జయంతి ఉత్సవాలు.. దీక్షల విరమణకు తరలిరానున్న భక్తులు..**





2లో..



ఏర్పాట్లు చేసిన అధికారులు

మల్యాల, ప్రభాతవార్త : కొలిచే భక్తుల కొంగు బంగారం తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కొండగట్టు అంజన్న ఆలయం పెద్ద జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, ప్రతి సంవత్సరం వైశాఖ బహుళ దశమి పూర్వభాద్ర నక్షత్రం రోజున పెద్ద హనుమాన్ జయంతి ని నిర్వహించడం ఆనవాయితీ,పెద్ద జయంతి ఉత్సవాలు నేటి నుండి 22 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గాను ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పి అశోక్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు పెద్ద జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో సమన్వయపరిచి ఆలయంలో భక్తులకు ఎటువంటి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు,

# యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదు

**భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దేశానికి ఆపదొస్తే టెర్రరిస్టుల అంతూ చూసేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించారు. ఆపరేషన్ సింధూర్ తో మన సైనిక సత్తా యావత్ ప్రపంచానికి తెలిసిందన్నారు. పాకిస్తాన్ ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా ఉగ్రవాద శిబిరాలను ముట్టుపెట్టిన ఘనత సైనికులదేనని కొనియాడారు. నరేంద్ర మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావంగా దేశవ్యాప్తంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త

2లో..

# కొండగట్టు అంజన్న జయంతికి వేళాయె

## ఈ నెల 22 వరకు హనుమాన్ జయంతి ఉత్సవాలు.. దీక్షల విరమణకు తరలి రానున్న భక్తులు



**మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాతవార్త :** కొలిచే భక్తుల కొంగు బంగారం తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కొండగట్టు అంజన్న ఆలయం పెద్ద జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, ప్రతి సంవత్సరం వైశాఖ బహుళ దశమి పూర్వభాద్ర నక్షత్రం రోజున పెద్ద హనుమాన్ జయంతి ని నిర్వహించడం ఆనవాయితీ,పెద్ద జయంతి ఉత్సవాలు నేటి నుండి 22 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గాను ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పి అశోక్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు పెద్ద జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో సమన్వయపరిచి ఆలయంలో భక్తులకు ఎటువంటి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు, కాగా జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ ,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ప్రాంతాల నుండి కూడా కొండగట్టు అంజన్న దర్శనానికి సాధారణ భక్తులతో పాటు దీక్షలు స్వీకరించిన స్వాములు కూడా అంజన్న సన్నిధిలో తమ మాల విరమణకు రానున్నారు, భక్తులకు శ్రీ స్వామివారి దర్శనానికి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పరిసరాల్లో భారీ కేట్లు, క్యూ లైన్లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు, పారిశుద్ధ లోపం తలెత్తకుండా నిరంతర విద్యుత్ సరఫరా తోపాటు మంచినీటి ఇక్కట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి, అంతేకాకుండా మాల విరమణ కోసం భక్తులు వేల సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా సులభంగా వెళ్లేందుకు పలుచోట్ల క్యూ లైన్లు, బారికెట్లుఏర్పాట్లు చేస్తున్నారు, అంతేకాకుండా జయంతికి వచ్చే భక్తులకు సుమారు నాలుగు లక్షల లడ్డూలను తయారు చేస్తున్నారు, ఇందుకోసం లడ్డు ప్రసాదం కౌంటర్లు కూడా అదనంగా ఏర్పాటు చేస్తున్నారు,కోనేరులో నీరు మలినం కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేందుకు చర్యలు చేపడుతున్నారు, మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు సుమారు మూడు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వాహనాలకు బొజ్జ పోతన్న సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు, ఉత్సవాల నిర్వహణ గాను సుమారు 700 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు కు వినియోగించనున్నారు, జయంతి ఉత్సవాలకు అంకురార్పణ కాగా సోమవారం సాయంత్రం హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా యాగశాల శుద్ధి పుణ్యా వచనం ,అంకురార్పణ, అఖండ దీప స్థాపన , దేవత ఆహ్వానం తదితర ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు,మూడు రోజులపాటు యాగశాలలో త్రికుంతాత్మక యజ్ఞం, తిరుమంజనం ఉయ్యాల సేవ సహస్ర దీపాలంకరణ, శ్రీ స్వామివారికి గరుడ వాహన సేవ , పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నారు, అంజన్న ఆలయానికి సరస్వతి పుష్కరాల ఎఫెక్ట్ కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు ప్రారంభం కావడంతో కొండగట్టు ఆలయానికి సాధారణ రోజుల్లో కూడా రద్దీ పెరిగింది , వేసవి సెలవులు కావడంతో వివిధ ప్రాంతాల నుండి సాధారణ భక్తులు శ్రీ స్వామివారి దర్శనానికి వస్తున్నారు,కాగా ఈ జయంతికి సరస్వతి పుష్కరాల భక్తులతో పాటు సాధారణ భక్తులు హనుమాన్ దీక్షను స్వీకరించిన స్వాములతో మరింత రద్దీ పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు, దారులన్నీ కొండగట్టు వైపే11, 21, 41 రోజుల హనుమాన్ దీక్షలు స్వీకరించిన భక్తులు కొండగట్టు అంజన్న ఆలయంలోనే తమ దీక్షల విరమణ చేసుకోవడం ఆనవాహితీ,, దీంతో దీక్షలు చేపట్టిన భక్తులు వేల సంఖ్యలో పాదయాత్రలతో మండుటలను లెక్కచేయకుండా కొండపైకి చేరుకుంటున్నారు, మూడు రోజులపాటు ఏ దారి చూసినా కొండగట్టు అంజన్న వైపే వెళ్లే భక్తులు వాహనాలతో రద్దీమయం కానున్నాయి, ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు పెద్ద జయంతి మూలంగా ఈనెల 20 నుండి 23 వరకు వివిధ ఆర్థిక సేవలను నిలిపివేసినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు, తిరిగి ఈనెల 24 నుండి యధావిధిగా ఆర్థిక సేవలు ఆమలు లోకి వస్తాయని అధికారులు తెలిపారు,

# యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదు

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దేశానికి ఆపదొస్తే టెర్రరిస్టుల అంతూ చూసేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించారు. ఆపరేషన్ సింధూర్ తో మన సైనిక సత్తా యావత్ ప్రపంచానికి తెలిసిందన్నారు. పాకిస్తాన్ ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా ఉగ్రవాద శిబిరాలను ముట్టుపెట్టిన ఘనత సైనికులదేనని కొనియాడారు. నరేంద్ర మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావంగా దేశవ్యాప్తంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ లోని గీతాభవన్ చౌరస్తా నుండి రాంనగర్ చౌరస్తా నుండి 'తిరంగా ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు జాతీయ జెండాను చేతబట్టి ఈ ర్యాలీకి తరలివచ్చి ప్రధాని మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పహల్గాంలో అమాయక హిందువులపైన, ప్రజలపైన ఉగ్రవాదులు జరిపిన దాడి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాలతో భారత సైనికులు పాకిస్తాన్ లోని టెర్రరిస్టుల శిబిరాలను ధ్వంసం చేశారు. మోదీకి, సైన్యానికి సంఘీభావం తెలుపుతూ దేశవ్యాప్తంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహిస్తున్నాం. అందులో భాగంగానే కరీంనగర్ లో నిర్వహించిన ర్యాలీకి భారీ ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్ సామాన్య ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన తీరు అమోఘం. దాదాపు 100 మంది టెర్రరిస్టులను మట్టుబెట్టిన ఘనత సైనికులదే. మోదీ నాయకత్వ పటిమను చూసి యావత్ ప్రపంచమంతా శెభాష్ అంటోంది. కరోనా, ఆపరేషన్ సింధూర్ వంటి క్లిష్ట సమయాల్లో మన దేశానికి ఏది మంచిదో, ఎప్పుడు ఏం చేయాలో ఆచరిస్తూ టాప్ 5 దేశాల సరసన భారత్ ను నిలిపిన నేత మోదీ...పెహల్గామ్ ఉగ్రదాడి మానవత్వానికే మాయని మచ్చగా నిలిచింది. ఉగ్రవాదుల అరాచకాలకు అంతులేకుండా పోతోంది. 2005, 2006లో ముంబై లోకల్ ట్రైన్లలో బాంబుపేలుళ్లు, ముంబయి పేలుళ్లు, కోయంబత్తూరు, జామా మసీదు పేలుళ్లు... హైదరాబాద్ లో గోకుల్ చాట్, లుంబనీపార్కు, దిల్ సుఖ్ నగర్, మక్కా మసీదు పేలుళ్లు ఇంకా గుర్తుకొస్తున్నయ్. యుద్ధానికి విరామమే తప్ప ముగిసినట్లు కాదు.. దేశానికి టెర్రరిస్టులవల్ల ఎప్పుడు ముప్పు వాటిల్లినా వాళ్ల అంతు చూస్తాం.."ఆపరేషన్ సింధూర్" పేరుతో అద్భుతమైన సేవలందించిన భారత సైనికుల ధైర్యసాహసాలను గుర్తు చేస్తూ నిర్వహిస్తున్న ఈ "తిరంగా యాత్ర... మద్దతిస్తున్న సమస్త ప్రజానీకానికి శతకోటి వందనాలు. నరేంద్రమోదీ మంత్రివర్గంలో సభ్యుడిగా ఉంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగడం నా అదృష్టం. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా కంట్రోల్ రూం బాధ్యతలు నిర్వర్తిస్తూ భారత సైనికుల ధైర్యసాహసాలను కళ్లారా చూసే అదృష్టం నాకు కలిగిందన్నారు.





# డెంగ్యూ ప్రబలకుండా పారిశుధ్య పనులు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో డెంగ్యూ ప్రబల కుండా ముందస్తుగా పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.డెంగ్యూ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో పి పి టి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో డెంగ్యూ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేయాలని, నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని, ప్రతి మంగళ, శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారు చేసి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.అధికారులు తమ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వార్డు సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, వైద్య సేవలు అందించాలని, అనుమానితుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని హాస్పిటల్లో డెంగ్యూ రాపిడ్ టెస్ట్‌లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఫాగింగ్ యంత్రాల పనితీరును పరిశీలించి వాటిని బాగు చేసి రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, మున్సిపల్ కమిషనర్లు అన్వేష్, వాణి ,సంబంధిత వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాడ్వాయిలో ఘోరరోడ్డు ప్రమాదం..!!

**తాడ్వాయి ప్రభాతవార్త (మే19)**

తాడ్వాయిలో మండల కేంద్ర సెల్స్ డిపో వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏటూరునాగారం నుంచి వేగంగా హన్మకొండ వైపు వెళ్తున్న ఇసుక లారీ ఆగి ఉన్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌లో ప్రయణిస్తున్న 30 మందిలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలి అక్కడిక క్కడె మృతిచెందారు. గాయాలైన వారిని స్థానికులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరో ఇద్దరు మృతి చెందారు. మిగతా కూడ తీవ్రంగా గాయాలు కాగా అరుపులు, కేకలు వేశారు. రాత్రిసమయం అయినందున సమీపంలోగల ఇండ్లవాల్లు సంఘట న స్థలానికి వచ్చారు. ఆటోడ్రైవర్లు సైతం సేవలను అందించారు. గాయ పడిన క్షేతగాత్రులను స్తానిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. స్టాప్ నర్స్ మల్లిక, ఎ ఎన్ ఎం క్షేతగాత్రులకు ప్రథమచికిత్స చేశారు. సీరియస్‌గా ఉన్న వాల్లను వరంగల్ ఎంజిఎంకు తరలించారు ఆయ్యో ఏతల్లికన్నబిడ్డో ఇక్కడ ప్రాణాలు వదిలేని తాడ్వాయి నర్సింగాపురం, ఎస్టీకాలనీ, ప్రజలందరు కన్నీరు పెట్టారు. ఘోరమైనరోడ్డు ప్రమాదమని ఇంతటిదారుణం ఏప్రమా దంలో చూడలేదని, ఇసుకలారీలపై మండిపడ్డారు. మరుసటిరోజు సోవ ంవారం వరంగల్ ఎంజిఎంలో చికిత్సపొందుతున్న వారిలో మరొక ఇద్దరు మృతి చెందినట్లు తెల్సింది. మృతిచెందిన వారిసంఖ్య నాలుగుకు చేరింది. మేడారం వెల్లివస్తు,,,మృత్యుఘోష,,!!రోడ్డుప్రమాదంలో గాయపడిన, మృతిచెంది వారంతా మేడారం వెల్లి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకును మొక్కులు సమర్పించారు. చీకటికావడంతొ తిరిగివెల్లెందుకు మేడారంలో ట్రాక్టర్ బయలుదేరింది. తాడ్వాయిమండల కేంద్రానికి ట్రాక్టర్ చేరుకుంది.సేల్స్ డిపొసమీపంలొ ఆపారు దాహంవేసిన వాల్లుమంచినీల్లు తాగుతున్నారు. ఈక్రమంలొ ఏటూరినాగారం వైపు నుంచివేగంగా వస్తున్న ఇసుకలారీ ఆగి ఆగి ఉన్న ట్రాక్టర్ ను డికొట్టింది. ట్రాక్టర్ బొల్తాపడింది ఇందులొ ప్రయణిస్తున్న వాల్లందరు చెల్లచెదురై రోడ్డుపై విసరికొట్టినట్లు పడ్డరు.

# రెండు కిడ్నీలు చెడిపోయి ధీనస్థితిలో పేద మహిళ

- అపన్నహస్తం కోసం ఎదురు చూపులు
- చికిత్స కోసం రూ.15లక్షలు అత్యవసరం
- సహాయం చేయాలని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు

కొనరావుపేట, ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబానికి చెందిన ఓ మహిళ రెండు కిడ్నీలు చెడిపోయి దిక్కుతోచని స్థితిలో పడిింది. చికిత్స చేయించుకునేందుకు చేతిలో చిల్లి గవ్వ లేక కంట తడి పెడుతోంది. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటుంది. బాధి. తురాలి వివ రాలు ఇలా ఉన్నాయి. కొనరావుపేట మండలంలోని మామిడి పల్లి గ్రామా నికి చెందిన ఊరడి పద్మ (38) అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యతో బాధ పడుతుంది. ఆరోగ్యం బాగులేని ప్రతి సారి వేములవాడ, కరీంనగర్ దావఖానాలకు వెళ్లి చికిత్స చేయించుకున్న ఆరోగ్యం కుదుట పడలేదు. ఇటీవల ఓ ప్రైవేట్ దవాఖానాలో చికిత్స కోసం వెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షలు చేసి కిడ్నీలు చెడిపోయాయని నిర్ధారించారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానాకు తరలించారు. పరీక్షించిన వైద్యులు



రెండు కిడ్నీలు చెడిపోయాయని కనీసం ఒక కిడ్నీ ఆర్పిడి చేయాలని, లేదంటే ప్రాణానికే ప్రమాదమని తేల్చి చెప్పారు. వైద్యం చేయడానికి సుమారు రూ.15 లక్షలు అత్యవసరమని చెప్పడంతో చేతిలో డబ్బులు లేక వైద్యం చేయించుకోలేని ధీన స్థితిలో ఉండిపోయింది. దాతలు ముం దుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందించాలని భర్త గంగరాజు, పిల్లలు పూజిత, రేఖ, జశ్వంత్ వేడుకుంటున్నారు. సహాయం చేయదలచిన దాతలు అకౌంట్ నెంబర్ 7566010 0000538, ఐఎఫ్ ఎస్సి కోడ్ బిఎఆర్‌బి0 విజెబిఇఎం, ఖాతా దారు పేరు ఊరడి పద్మ, బ్యాంక్ ఆఫ్ బరోడా వేములవాడ బ్రాంచ్‌లో జమా చేయాలని, 9032496414 (కంటె లక్ష్మి) ఫోన్ పే, గూగుల్ పేకు సహాయం అందించాలని కోరారు.

# పెళ్లి కూతురును చేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:





రామగుండం తబితా ఆశ్రమ అమ్మాయికీ వివాహాన్ని ఆడంబరంగా నిర్వహిస్తున్నారు. తబితా ఆశ్రమానికి చెందిన 21 సంవత్సరాల యువతి మానసకు కలెక్టర్ సమక్షంలో వివాహ వేడుకలను చేపట్టారు. పెళ్లి వేడుకల్లో భాగంగా సోమవారం స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పెళ్లి కుమార్తె మానసను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, శ్రీ సీతారామ సేవా సమితిల నేతృత్వంలో ఘనంగా పెళ్లి కూతురుని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 జీఎం లలిత్ కుమార్ సతీమణి అనిత లలిత్ కుమార్ హాజరై ఆశ్ర మానికి తమ సహాయ సహకారాలు ఉంటుందని, పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం పిల్లల మధ్య ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అద్యక్షులు మద్దెల దినేష్ పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ చేతులు మీదుగా సీతారామ సేవా సమితి, జయహో మహిళా అధ్యర్యంలో కేక్ కటింగ్ చేపట్టి, శాలువాతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, కంది సుజాత, జక్కెన శ్రీ లత, బిల్లా శ్రీదేవి, కొండు రమాదేవి, బట్టల గీత, మద్దెల రామస్వామి పద్మ, వై. లేనీన్, దసారపు రాజేంద్ర ప్రసాద్, బాదే వెంకటేష్, మల్లికార్జున్, తబితా ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్, విమల, హెల్పింగ్ హాండ్స్ శ్యాం తదితరులున్నారు.

## నేడు ఎలిగేడులో రెవెన్యూ, ఐటీ శాఖ మంత్రుల పర్యటన

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నేడు మంగళవారం ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ వద్దకు రెవెన్యూ శాఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా మంత్రులు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మే 20న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మంత్రులు ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటల 15 నిమిషాలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బయలు దేరుతారని, మంత్రుల పర్యటనకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## చోరీకి యత్నం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపల్లి పర్శ రాములు, వంగపల్లి సత్తవ్వ ఇంట్లో దొంగలు చోరీకి యత్నిం చారు. అయితే ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు దొరకపోవడంతో వస్తువులను చిందరవందర చేసినట్లు బాధితులు తెలి పారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ రాహుల్ రెడ్డి పరిశీలించారు.

## పదివేల రూపాయల వస్త్రాలు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సోమవారం సేవ చేసే మహిళలకు 40 చీరలు,సభ్యులకు 50 కండువాలు మొత్తం పదివేల రూపాయలు విలువచేసే వస్త్రాలను నోముల గోపాల్ రెడ్డి అందించినారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నవీన్,పొట్టాల మల్లేశం,రాయలింగం,మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గొంతు పిసికి భార్యను చంపిన భర్త

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



గొంతు పిసికి భార్యను భర్త చంపిన సంఘటన మండలంలోని పందిళ్ళ గ్రామంలో జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి పందిళ్ళ గ్రామానికి చెందిన సూర రాజకుమార్ ఆదివారం మధ్యాహ్నం సమయం లో తన భార్య అయినా సూర అంజలి, భార్యాభర్తలు ఎప్పుడు గొడవ పడుతూ ఉంటారు ఆ క్రమంలో ఆదివారం మామిడికాయల విష యంలో గొడవ జరగగా, భార్యతో గొడవలు ఆగవు అని తన భార్యను చంపాలని నిర్ణయించుకున్నాడు మామిడికాయల కోసం జరుగుతున్న గొడవలో కోపం తెచ్చుకుని తన భార్య ను గట్టిగా గొంతు పిసికి చంపి ఆమెను అక్కడే పడేసి బయటికి వెళ్ళిపోయినాడు. మృతురాలి తండ్రి సంపంగి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మద్యం సేవించించి వాహనం నడిపిన కేసులో గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఆళ్ల రవీందర్ కు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అండ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు.గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో వెనుగుమట్లకి చెందిన రవీందర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు.ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను బారిన పడడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న మెడికల్ కాలేజి వద్ద బైక్ అదుపు తప్పి కల్వర్టు లో పడడంతో తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ కు చెందిన శనిగరపు దిలీప్ (28) అక్కడిక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి .తీవ్ర గాయాలైన శనిగరపు రాజును మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన యువరైతు ఎడ్ల రాజేందర్ రెడ్డి (48) విద్యుత్ షాక్ తో మృతిచెందాడు. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాజేందర్ రెడ్డి ట్రాన్స్ఫార్మర్ దగ్గర సోమవారం మధ్యాహ్నం రైతులతో కలిసి ముండ్ల పొదలు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుని భార్య వాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీ ఎస్సై రవీందర్ కుమార్ తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటిఎం దగ్గరలోని ఓ ఇంట్లో పేకాట రాయుళ్లను ఎన్టీపీసీ ఎస్ఐ టి.ఉదయ్ కిరణ్ సోమవారం పట్టుకున్నారు. డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో ఇంట్లో దాడులు నిర్వహించి పేకాట రాయుళ్ల రామశ్రయ్ రామ్, షేక్ ఎండి అఫ్జల్, సద్దాం హుస్సేన్ ఖాన్, షకీల్ ఖాన్, పప్పు సాహ్ని, సిఫాహి సింగ్‌లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 2,390 రూపాయలను, పేకాట ముక్లను సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# రాళ్లవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

కథలాపూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస ఇరిగేషన్ అధికారులతో కలిసి రాళ్లవాగు ప్రాజెక్ట్ ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్ళవాగు ప్రాజెక్టు నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి మండలం కోనాపూర్ గ్రామ పరిధిలో ఉన్నప్పటికీ, ఎక్కువగా భాగం కథలపూర్ మండల పరిదిలో సాగు నీరు అందుతుంది అన్నారు.రాళ్ల వాగు ప్రాజెక్టు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని సుమారు 3500 ఎకరాలకు సాగు నీరు అందిస్తుందనిఈ ప్రాజెక్టు పై చాలా సార్లు అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటి పారుదల మంత్రితో మాట్లాడారు.కోనపూర్ ప్రాజెక్ట్ లోని హేడు రెగ్యులేటర్, కాలువలు, మత్తడి ని పరిశీలించడం జరిగింది.పాడైన హెడ్ రెగ్యులేటర్, మత్తడి పై నూతన నిర్మాణములు,కాలువలను వెంటనే శుభ్రం చేయాలనీ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.అవి పూర్తయితే కథలాపూర్ మండల పరిధిలోని భూషణ్రావుపేట్ ఊట్పల్లి పెగ్గర్ల చింతకుంట గ్రామాల పరిధిలో సాగునీటికి ఇలాంటిఇబ్బంది ఉండకుండా ఉంటుంది.తద్వారా భూగర్భ జలాలు కూడా పెరగడం జరుగుతుంది.కాలువ మరమ్మతుకు గతంలో 21 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.ప్రాజెక్టు కోనాపూర్ నిజామాబాద్ జిల్లాలో ఉండడం ఆయకట్ట ఎక్కువ వరకు వేములవాడ నియోజకవర్గ భాగంలో ఉండటం వల్ల రైతులకు ఇబ్బంది తలెత్తుతుంది.నిర్వహణా బాధ్యత ఎవరికో ఒకరి ఇచ్చేలా అధికారులు చూడాలి.రాళ్ల వాగు ప్రాజెక్టు ఉపయోగంలోకి తేవాలి.రాళ్లవాగు ప్రాజెక్టు సామర్థం పెంచే అవకాశలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు ప్రజ ప్రభుత్వంలో రైతులకు పెద్ద పీట వేయడం జరిగింది. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగింది.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీ పాదఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా,మన ప్రాంతంలో 1737 కోట్లతో సాగు నీటి కోసం భూమి పూజ నిర్వహించారు.ఆనాడే చందుర్తి, ఫాజ్లునగర్, రున్నద్రగి ప్రోజెక్టు పూర్తి చేసుకున్నాం.గత పాలకుల నిర్లక్ష్యం వలన కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు పూర్తి కాలేదు.నేడు ప్రజా ప్రభుత్వంలో కళికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మొదటి ప్రాధన్యత క్రమంలో పూర్తి చేసే ప్రాజెక్టులో కలిళికోట సూరమ్మ చెరువు పెట్టడం జరిగింది. రైతులకు సాగు నీరు అందించడం లక్ష్యంగా ముందుకు పోతుంది.చాలా సంవ్సరాలుగా రైతులు ఎదురు చూస్తున్నా రాళ్ళ వాగు ప్రాజెక్టు పనులు చేపట్టడం జరుగుతుంది.వర్షా కాలం నీటిని ఒడిసిపట్టడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, మాజీ సర్పంచ్ స్వామి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ యం.పి రాజ గంగారాం మృతి జగిత్యాల జిల్లా కి తీరని లోటు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన ఆర్.ఎం.పి రాపల్లి రాజగంగారం మృతి జగిత్యాల జిల్లాకే తీరని లోటని జిల్లా ఆర్ యం పి, పి యం పి సంఘం అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆకుల నాగరాజు లు అన్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన రాపెల్లి రాజగంగారాం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ గంగారం జగిత్యాల జిల్లాలోని, కోరుట్ల పట్టణం తో పాటు మండలంలోని గ్రామాల సామాన్య ప్రజలకు సేవలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల పాత తాలూకా గ్రామీణ సంఘాల బలోపేతానికి నిర్వీరామ కృషి చేశారని కొనియాడారు. సాధారణ ఆర్ ఎం పి నుండి తన పిల్లలను ఉన్నత వైద్యులుగా తీర్చిదిద్ది, కోరుట్ల లో నాలుగు దశాబ్దాల క్రితం సాధారణ ఆర్ ఎం పి గా తన సుదీర్ఘ ప్రస్థానం నుండి సామాజిక సేవ, ప్రజాసంఘాల్లో కడ వరకు అందెవేసిన చేయిగా వ్యవహరించారన్నారు. రాజగంగారం అంత్యక్రియలో శ్రీపతి, కొక్కుల శ్రీనివాస్, రామ్మోహన్, అబ్దుల్లా, చంద్రప్రకాష్,అశోక్, నర్సింలు, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, జిల్లా లోని ఆర్ యం పి పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృ దే టిడిపి ధ్యేయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టిడిపి ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మున్సిపాలిటీ, మండలంలోని వివిధ వార్డుల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్డులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి గత వైభవం వస్తుందని, తెలంగాణ ప్రజలు గతంలో ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి చేసిన అభివృద్ధికి ఇప్పుడు మళ్లీ పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలే మారుతి కటుకం మహదేవ్, ఈర్నాల గంగులు, నరహరి, మహిళా నాయకురాలు కే దివ్య, జ్యోతి, విజయ, పద్మ, మాలశ్రీ, శాంత, అంజలీ, కళ్యాణి, సోనీ ,రాణి, చంద్రకళ, లీల ,రాధా తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లో సబ్సిడీ ద్వారా వచ్చిన జీలుగు విత్తనాలను రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డుతో వచ్చి సబ్సిడీపై జీలుగు విత్తనాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ ,ఫామీన ,శ్రీహరి , మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్, రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్,



మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రైవేట్స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు.శనివారం రోజున కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో లో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలోగల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్, వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదుసంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని,ప్రైవేట్ స్కూల్బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు.స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్, వజ్ర ,రవాణా శాఖ సిబ్బంది, వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.




## విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలి

మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్



కథలాపూర్, ప్రభాతవార్త: విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, ప్రభుత్వము పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ,నాణ్యమైన విద్యను అందిస్తుందని కథలాపూర్ మండల విద్యాధికారి లోకి శ్రీనివాస్ తల్లిదండ్రులకు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సిరికొండ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఎన్రోల్మెంట్లో భాగంగా, ఇంటింటికి తిరిగి విద్యార్థులను అడ్మిషన్ తీసుకున్నారు.ఈ కార్యక్రమం మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రుల కు అవగాహన కల్పించడం జరిగింది, ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా నిలిచాయని, విద్యార్థుల్లో గుణాత్మకమైన విద్యను సాధించడానికి ఉపాధ్యాయులు నిరంతరం శిక్షణను పొందుతూ, ఆటపాటల ద్వారా ఉల్లాస భరితమైన తరగతి గదిని నిర్మిస్తున్నారని, మండల విద్యాధికారి శ్రీ లోకిని శ్రీనివాస్ అన్నారు.ఎక్స్ ఎంపీపీ శ్రీ లింబాద్రి మాట్లాడుతూ మన ఊరి పాఠశాలలను కాపాడుకోవాలని తల్లిదండ్రులు కోరారు.ఎక్స్ పాఠశాల చైర్మన్ జలంధర్ మాట్లాడుతూ ప్రభుత్వము అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు ,వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వన తడుపుల రవికుమార్, చంద్రశేఖర్ రావు,అనిత, విజయ కవిత, శ్రీనివాస్ ,అశోక్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత ,భవాని ,విష్ణు మహేందర్ రావు , తక్కలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, భారతి ,జయలక్ష్మి ,అంబటి రవి,మహేష్,రమేష్ ,కాంప్లెక్స్ సిఆర్పి విజయ్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## మోడీ దిష్టి బొమ్మ దహనం

మేడిపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రం లోని దర్భంగా పర్యటనలో పోలీసులు అడ్డుకోవడంతో పాటు ఆయనపై రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, నితీష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ, నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎంతగా షాక్ అయ్యారో దీనికి స్పష్టమైన సంకేతం అన్నారు. ఇప్పుడు, దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపిఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతోందని రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్ , సోషల్ మీడియా ఇంచార్జ్ దప్పు ప్రేమ్ సాగర్ యువ నాయకులు మ్యాకల రాజు , శ్రీనాథ్, మధుకర్, అవినాష్, వినోద్, ప్రవీణ్, రూపేష్, తేజ, అజయ్, మల్లేష్, శేఖర్, కార్తిక్, మహేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తిని ప్రపంచానికి చాటాలి

**బీజేపీ నాయకురాలు బండారుశైలజ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారతదేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి చెందిన అహల్యాబాయి రాణి హోల్కర్ న్యాయ మైన పాలకురాలుగా, నైపుణ్యం కలిగిన పరిపాలనాధికారిణిగా, గొప్ప నిర్మాణకర్త, దాతగా ఆమె జీవితం ప్రజా సంక్షేమానికి అంకితం చేశారని ముఖ్య అతిథి బండారు శైలజ అన్నారు. అహల్యాబాయి 300 సంవత్సరాల జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా ఈనెల 21 నుండి 31 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించాలని బీజేపీ కేంద్ర నాయకత్వం పిలుపునిచ్చిందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మండల కమిటీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆ కాలంలో బాలికలకు చదవడం రాయడం నేర్పించారని మొగులుల కాలంలో ధ్వంసం చేయబడ్డ వందలాది గుళ్లను పునరనిర్మాణం చేసిందని ధర్మసత్రాలు నిర్మించి భక్తుల సౌకర్యార్థం రోడ్లను నిర్మించిందని అన్నారు. ఎనిమిదేళ్ల వయసులో పెళ్లి చేసుకొని కుటుంబ భాద్యతలు సమర్థవంతంగా నిర్వహించి తక్కువ కాలంలోనే భర్తను, కొడుకును, మామను కోల్పోయిన మొక్కవోని దీక్షతో సొంతంగా 500 మంది మహిళలతో సైన్యాన్ని ఏర్పరచుకొని శత్రువుల గుండెల్లో కొరకరాని కొయ్యగా మారిందని తన పాలనలో రైతులను, రైతు కూలీలను, శిల్పులను ప్రోత్సహించినదని అన్నారు. ఆమె 28 సంవత్సరాల పాలన శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సు యొక్క కాలంగా గుర్తుండిపోతుందని ఆమె తన ప్రజలకు అందుబాటులో ఉండేవారని మరియు వారి సమస్యలను పరిష్కరించడానికి మరియు న్యాయాన్ని నిష్పక్షపాతంగా అందించడానికి ప్రతిరోజూ బహిరంగ దర్బార్ నిర్వహించేవారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నరేంద్ర మోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని



అందుకే ఇతర దేశాల్లో సైతం గుళ్ళు నిర్మిస్తున్నారని భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేస్తున్నారని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, కార్యక్రమ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాలా తిరుపతి,నాయకులు వడ్డెపెల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత, జంబర్తి దివాకర్, బొడ్డు పెద్ద గంగారాం, సింగం పద్మ, భానుప్రియ, గడ్డల లక్ష్మి ,వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసు కున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మర్యాదపూర్వం కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రానాని సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మర్యాద పూర్వకంగా కలిశారుశ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 24,000 ప్రభుత్వ పాఠశాలలలో 21 లక్షల పిల్లలకు ఉదయం వేళలో విద్యార్థులకు పోషక ఆహార పానీయం (రాగి జావ) పంపిణి చేయుటకు ఎం.ఓ.యూ కొరకై వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన తో పాటు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ బాధ్యులు ఊటూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ బదిలీ

**నూతన డిఎస్పీగా ఎన్. వెంకటస్వామి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల డిఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రఘు చందర్ ను ఇంటలిజెన్స్ డిఎస్పీగా బదిలీ అయ్యారు. కాగా జగిత్యాల డిఎస్పీగా ఎన్.వెంకటస్వామి నియమితులయ్యారు. ఎన్.వెంకటస్వామి రామ గుండం సిసిఎస్ ఏసీపీగా, కరీంనగర్ టౌన్ ఏసీపీగా అదనపు బాధ్యతలు చేపడుతుండగా ఆయనను జగిత్యాల డిఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది

## భవిష్యత్ మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే

**మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ దేనిని భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ అన్నారు. కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ కందుల రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సోమవారం రోజున వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా పరుశరాములు, నారాయణ, రాజిరెడ్డి, బాపురెడ్డి, మల్లయ్య, సత్యం, అజయ్, నరేష్ లు పార్టీలో చేరగా వారిని కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, పార్టీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన బిఆర్ఎస్ పార్టీయే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత, తుల ఉమా, కొడిమ్యాల మాజీ జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, కొండపలకల రామ్మోహన్రావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని పిఎసిఎస్ చైర్మన్లు మధుసూదన్ రావు, సాగర్ రావు, బాలా గౌడ్, రాజేందర్, విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు రవీందర్, శేఖర్, కొత్తూరు స్వామి, అంజన్ కుమార్, రాజు, లింగ గౌడ్, రమేష్ గౌడ్, ఎగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, బొడ్డు రమేష్, నరేష్, పోచయ్య, శరత్, సుధాకర్, సురభి సాగర్ రావు, దేవయ్య, మల్లయ్య, చంద్రశేఖర్, రాకేష్, సల్మాన్, చందు, గంగరాజం, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## ఇసా ఇన్స్టిట్యూషన్స్‌లో విద్యార్థులకు బహుమతుల వెల్లువ

**50 మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్లు బహుమానం**

బీర్పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో ప్రారంభించినటువంటి ఇషా ఇన్స్టిట్యూషన్ లో విద్యార్థులను కంప్యూటర్ రంగంలో ప్రోత్సహించడం కోసం ప్రోత్సాహక బహుమతులను అందించలని ఆలోచించి అందులో భాగంగా పీజీ డిసిఏ కోర్స్ లో మొదటగా అడ్మిషన్ చేసుకున్న 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ బహుమతులు అందజేస్తున్నట్టు ఇన్స్టిట్యూట్ అధినేత తెలిపారు. ఇందులో భాగంగా మొదటగా పీజీ డీసీఏ కోర్సులు అడ్మిషన్ తీసుకున్న విద్యార్థికి 6500 విలువ గల కంప్యూటర్ ను ఇన్స్టిట్యూట్ అధినేత రాజేష్ స్థానికుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్యను మారుముల పల్లెటూరులో ప్రతి ఒక్కరికి అందించాలన్నదే తమ ఉద్దేశమని చాలా తక్కువ ఖర్చులో ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్యను నేర్పిస్తున్నట్టు తెలిపారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు కంప్యూటర్ అందుబాటులో ఉండాలని అందుకే పీజీ డీసీఏ కోర్స్ లో చేరిన 50 మంది విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ విద్యను నేర్చుకోవడం చాలా అవసరం పేద మధ్యతరగతి ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్యను అందుబాటు ధరలలో నేర్పిస్తున్నామని ఎవరైనా తల్లిదండ్రులు లేని పిల్లలకు ఉచితంగా కూడా కంప్యూటర్ నేర్పిస్తున్నామని ఇషా కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ తుంగూరు ధర్మపురి బ్రాంచ్ లలో ఇంకా ఎవరైనా అడ్మిషన్స్ పొందాలనుకున్నవారు 9502252277 గల నెంబర్లో సంప్రదించగలరని తెలిపారు. కంప్యూటర్ విద్యను అందించడంతో పాటు విద్యార్థులు ప్రోత్సహించడానికి కంప్యూటర్ బహుమతులు అందజేసినటువంటి రాజేష్ ను గ్రామస్తులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి మాజి ప్రజా ప్రతినిధులు యువకులు అభినందించారు.

## ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష ట్రైనింగ్

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ద్వారా బీర్పూర్ పాఠశాలలో ఐదు రోజుల మండల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ను 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. సమగ్ర శిక్ష ఎడ్యుకేషన్ ట్రైనింగ్ లో మండలంలోని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, అందరూ హాజరుకావాలని తెలిపారు. ట్రైనింగ్ లో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు సామర్థం నిర్మాణం కోసం ఈ ట్రైనింగు ఉపయోగపడుతుందని తెలిపారు.

# అక్రమ మట్టి తరలింపు అడ్డుకోవాలి

## కలెక్టర్ కు పిర్యాదుచేసిన ఎమ్మెల్యే సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి కమ్మర్ పల్లి జాతీయ రహదారి పక్కన మేడిపల్లి గ్రామ శివారులో రాత్రింబవళ్లు గుట్టల నుండి అక్రమంగా మట్టి తరలింపు అడ్డుకొని పర్యావరణాన్ని కాపాడాలని,అక్రమ మట్టి తరలింపు విషయమై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం జిల్లా కేంద్రంలో పిర్యాదు చేసినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టలను త్రవ్వుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని,ఇలా మట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయల



ప్రజాధనాన్ని కొందరు లూటీ చేస్తున్న విష యాన్నీ జగిత్యాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇకనైనా అధికారులుతక్షణమే మైనింగ్ మాఫియాను అడ్డుకుని,ప్రజల సంపదను కాపాడాలని ఫిర్యా దులో పేర్కొన్నట్లు పేర్కొన్నారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ళు అర్హులైన లబ్ధిదారులకు



ఇవ్వాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా త్వరితగతిన నిర్మాణాలు అయ్యేలా చూడాలని తెలిపారు.కాంగ్రెస్ అంటేనే అక్రమార్కులు కేరాఫ్ అని..ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తే కాంగ్రెస్ నాయకులకు లాభం... బీఆర్ఎస్ గెలుస్తే ప్రజలకు లాభమని ముందే చెప్పడం జరిగిందని ఈసందర్భంగా గుర్తుచేశారు.




## రైతన్నకు మద్దతుగా వ్యవసాయ శాఖ కార్యక్రమాన్ని తిరస్కరించా

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని, ఇందుకుగాను రైతన్నకు మద్దతుగా కోరుట్ల నియోజకవర్గంలో జనుము,జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్ర మానికి దూరంగా ఉన్నానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..జనుము,జీలుగు విత్తనాల పంపిణీ కేంద్రాలను ప్రారంభించడానికి వ్యవసాయ శాఖ అధికారులు తనను ఆహ్వానించగా....రైతన్నలకు మద్దతుగా అధికారుల ఆహ్వానాన్ని తిరస్కరించి,నిరసన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత సంవత్సరం విత్తనాలు రూ.1000/లకు ఒక బస్తా ఉంటే,ప్రస్తుత సంవత్సరం రూ. 2000/ చేయడం దారుణం అని, ఈ ప్రభుత్వానికి రైతన్నల పట్ల, వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు.రైతుల కష్టాన్ని దోచుకుంటున్న ఈ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి,పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తనతో పాటు అధికారులు బాధ్యత తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మెటుపల్లి పట్టణ, మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి శ్రీ.షాది ముబారక్ చెక్కులను పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎమ్మెల్యే సంజయ్ పంపిణీ చేశారు.పట్టణ,మండలానికి చెందిన 126 మంది లబ్ధిదారులకు గాను రూ.12,614,616/ ఒక కోటి ఇరవై ఆరు లక్షల పద్నాలుగువేల ఆరు వందల పదహారు రూపాయల విలువగల చెక్కులు అందచేశారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు కూన గోవర్ధన్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి,విశాల సహకార చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి,మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్.ఐ లు ఉమేష్,కాంతయ్య, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అంగడి పురుషోత్తం,ఒజ్జెల బుచ్చిరెడ్డి, మొరపు తేజ,పీసు తిరుపతి,శ్రీధర్,పల్లి శేఖర్,ఒజ్జెల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాల పంపిణీ

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో అలాగే వ్యవసాయ సహకార సంఘం లో సబ్సిడీ ద్వారా వచ్చిన జీలుగు విత్తనాల సోమవారం సింగిల్ విండో చైర్మన్ చెంపేట నర్సారెడ్డి పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డుతో వచ్చి సబ్సిడీపై జీలుగు విత్తనాలు తీసుకోగలరు. జీలుగు విత్తనాలు వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ మరియు ముత్యంపేట్ చిట్టాపూర్ డి సి ఎం స్ మొగిలిపేట లో అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలా జలపతి రెడ్డి, సిరిపురం రవీందర్ లక్ష్మారెడ్డి గొట్టిపర్తి రమేష్ లక్ష్మారెడ్డి నారాయణ రెడ్డి రమేష్ ఆనందు తదితరులు పాల్గొన్నారువ్యవసాయ విస్తరణ అధికారి గజానంద్ వినీత అనిల్ వంశీ పిఏసిఎస్ చైర్మన్ నర్సారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి రైతులు నల్ల రాజన్న ఇట్టేడి నారాయణ లక్ష్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిరిపురం రవి తదితరులు పాల్గొన్నారు.



## బోరు ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం రత్నపూర్ గ్రామంలో శుక్రవారం దేవుడు వద్ద బోర్ బావిని ప్రారంభించడం జరిగింది. మా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సహకారంతో జిల్లా పరిషత్ నిధుల ద్వారా బోరుబావి(1.50) వేయించడం జరిగింది. ఈ రోజు స్థానిక కాంగ్రెస్ నాయకులు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, ఎంపీటీసీ మరిపెల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్ గౌడ్, నూతిపెల్లి రాజన్ బండారి రమేష్, ఎడ్ల సురేష్, కోమటి మహేందర్ రత్నాపూర్ గ్రామవాసులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు బట్టలు అందజేసిన గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ హమాలీ, చాటా, దడువాయి కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం కూన గోవర్ధన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు పనిచేసే కార్మికులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బట్టలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్మికులు ఎండలో నిరసించి పోకుండా ప్రతి ఒక్క కార్మికునికి ఓఆర్ఎస్ పాకెట్లు ప్రతి రోజు అందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమములో సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి , కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి, పాలకవర్గ సభ్యులు పుల్లూరి నవీన్, సంగు గంగాధర్, పుల్ల శేఖర్ గౌడ్, పిడుగు అమృతలాల్, అనిరెడ్డి రాజశేఖర్ ,గూగుల్లవత్ ప్రభాకర్ ,మానాల లింగారెడ్డి, ఆపరేటర్ సతీష్ ,హమాలీ , చాటా దడ్వాయి కార్మికులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు

### వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు సింగిల్ విండో ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో. యామాపూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఇబ్రహీంపట్నం, డి సి ఎం ఎస్ డబ్బా, డీసీఎంఎస్ గోదుర్లలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని తమ వ్యవసాయ విస్తీర్ణ అధికార వద్ద పర్మిట్ పొంది జీలుగు విత్తనాలు తీసుకోవాల్సిందిగా కోరారు. 30 కేజీల జీలుగు బస్తా పూర్తి ధర 4174 కాగా సబ్సిడీ ధర 2137 చెల్లించి జీలుగు తీసుకోవాల్సిందిగా కోరారు. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్లు అంకతి రాజన్న, బద్దం గోపి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్, సాగర్, రవళిక, సాయి కృప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని జోగినపల్లి గ్రామంలో నూతనంగా స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జువ్వడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఇందల హరీష్, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్, సహదేవ్, అశోక్ అంబేద్కర్ రమేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్రని విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్

*.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..తంగళ్ళపల్లి*

మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబో యిన గోపి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బర్కాం నవీన్ యాదవ్ మాట్లాడుతూ బండి సంజయ్ చేపట్టిన హిందూ ఏక్తా యాత్ర లో తంగలపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. హిందూ సంఘటిత శక్తిని చాటాలని యాత్రలో హిందువులు భారీ సంఖ్యలో పాల్గొనేలా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి



జిల్లా కౌన్సిల్ మెంబర్ కోలా అంజేయులు, పోకల శ్రీనివాస్, బక్కశెట్టి రాజు, జంగం కిషన్, ఇటిక్యాల మహేందర్, కోస్నీ వినయ్ యాదవ్, కన్నె అరుణ్ కుమార్, రెడ్డిమల్ల ఆశీర్వాద్, సీనియర్ నాయకులు తుపాకుల సత్తయ్య, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న మెడికల్ కాలేజి వద్ద బైక్ అదుపు తప్పి కల్వర్టు లో పడడంతో తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ కు చెందిన శనిగరపు దిలీప్ (28) అక్కడిక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి .తీవ్ర గాయాలైన శనిగరపు రాజును మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రైతంగా పోరాట యోధులు కామ్రేడ్ పుచలపల్లి సుందరయ్య జీవితం నేటి సమాజానికి ఆదర్శ మని కులవివక్ష సమాజంలోని అసమానతల తొలగిపుకోసం అలుపెరుగని పోరాటం చేశారాని, ఉన్నత కుటుంబలో పుట్టి, ప్రజలే తన కుటుంబ అని బ్రతికిన కామ్రేడ్ పుచలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువతరం ఆదర్శనంగా తీసుకోని ముందుకు వెళ్లాలని సోమవారం రోజు మండల కేంద్రంలో జరిగిన అయన 40 వ వర్ధంతి వేడుకల సందర్బంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాని పూలమాలలు వేసి ఘన నివాళులు



అర్పించారు ఈ సందర్బంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ కొనియాడారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, సిపిఎం నాయకులు రమేష్, ప్రవీణ్, రాజయ్య, నాంపెల్లి, నారాయణ ప్రభుదాస్ తదితరులు ఉన్నారు

## ఓబులాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు పూర్తి

*.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం ఒగులాపూర్ గ్రామంలో ఐకెపి, ఆదర్శ మహిళా సంఘం ఆధ్వర్యంలో పూర్తిస్థాయి వరి ధాన్యం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు తొందరగా పూర్తి కావడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు కొత్త రవీందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేసి, ఆదర్శ మహిళా సంఘ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మహిళ సంఘ సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## చీర్లవంచలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

*.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని, అధిక మోతాదులో యూరియా వాడకం వలన కలిగే నష్టాలను రైతులకు వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గించడమే కాకుండా, చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో



రసాయనిక మందులను వాడడం పై అవగాహన కల్పించారుఅనంతరం శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులు, ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లవ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. రజియా సుల్తానా, కె. భవ్యశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి (డి. ఏ. ఓ.) అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారి సంజీవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు కరుణాకర్, మోనిక విత్తన అధికారి మోనిక, విద స్వయం సహాయక సంఘం లోని మహిళా రైతులు తదితరులులు పాల్గొన్నారు..

## ప్రజావాణి లో 120 దరఖాస్తుల స్వీకరవాణ

### ఎస్ హెచ్ జీ ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్ల పంపిణీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి లో ప్రజల నుంచి120 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించారు .ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం



జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## కళ్యాణ కానుకగా బిటిఆర్ ఫౌండేషన్ సాయం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

ప్రతి పనిలో స్వార్థం, నిస్సహాయత, ప్రజలను దోచుకునే నాయకులను నిత్యం కళ్ళకు కట్టినట్లు చూస్తున్నాం. పేద ప్రజల రక్తం తాగే వ్యక్తులను చూస్తున్నాం. ఎవరు ఎలా ఉంటే నాకేంటి అనే స్వార్థ పరులు కోకొల్లలు గా సమాజములో మన చుట్టూ తిరుగుతున్నారు. ఐన మానవత్వం గూర్చి మరచిపోయే ఈ సమాజములో నేనున్నాను అని పేద ప్రజల తలుపు తడుతూ ఉన్నంతలో సాయం అందిస్తున్న సంస్థ బిటిఆర్ ఫౌండేషన్. మండలములోని నర్సక్కపేట గ్రామానికి చెందిన బెంద్రం భూంరెడ్డి శంకరమ్మ ల కుమారుడు తిరుపతి రెడ్డి. చిన్న వయసు నుండే సేవా భావం కలిగిన వ్యక్తి. రాజకీయంగా ఎంతో కొంత ప్రజలకు సేవలందించిన అనుకున్న లక్ష ్యం చేరలేక దాదాపు 5 సంవత్సరాల క్రితం బిటి ఆర్ ఫౌండేషన్ సేవా సంస్థను స్థాపించి పేద ప్రజల్లో గూడు కట్టుకున్న వ్యక్తి తిరుపతి రెడ్డి. ఇల్లంతకుంట మండలంలో ఇప్పటి వరకు 500 పేదింటి కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు టేకు మంచాలను అందించారు. గత 5 సంవత్సరాలలో అనేక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి పేద ప్రజల మనసు దోచుకున్నాడు. ఈ సందర్భంగా మండల కేదములో తిరు పతి రె ఎద ప్రజలు సోమవారం ఘనంగా సన్మానించి దీవించారు. సేవా ప్రతినిధులు ,యువకులు ప్రజలకు పండ్లు, స్వీట్లు , పంపిణీ చేశారు. పేద ప్రజలకు సాయం చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. అన్ని గ్రామాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఇలా సహాయాలు చేయడం గ్రామాల్లో ఫౌండేషన్ సేవా ప్రతినిదులపై ప్రజల చూపే ఆదరాభిమానాలు వెలకట్టలేమన్నారు. సేవా ప్రతినిధుల, పాత్రికేయుల, యువత సమాచారాలతోనే ఈ 500 పెళ్లి జంటలకు మంచాలు అందించగలిగామన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల ఫౌండేషన్ సేవా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సుందరయ్య..

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సంపత్..

## ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు.

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని సదాశివపల్లి లో జెండా చౌరస్తా వద్ద కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షి ణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందర చిన్నప్పటినుండే సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి, తన పేరు వెనుక కులం ఉందని సుందర్ రామిరెడ్డి గా ఉన్న తన పేరులోంచి రెడ్డి అనే పదాన్ని తొలగించి సుందరయ్యగా పేరును నామకరణం చేసుకున్న గొప్ప నాయకుడు అన్నారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన నిత్యం పాలేరులతో ,కూలీలతో దళిత వాడలలో వారి సమస్యల పరిష్కార కోసం పనిచేశారని, రెండు కుండల విధానం రెండు ,గ్లాసుల పద్ధతిని తన ఇంటి నుండే పోరాటాన్ని ప్రారంభించి వ్యక్తి, భారతదేశంలో కష్టజీవుల సమస్యలు పార్లమెంట్లో తమ గలంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పైన చర్చించి పేదల సంక్షేమ పథకాలు సాధించిన వ్యక్తి అన్నారు. కష్టజీవులు బాగుపడాలంటే ఈ పెట్టుబడుదారి, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూ ఈ దేశంలో కార్మిక వర్గ రాజ్యాధికారాన్ని సాధించడం ద్వారా మాత్రమే కష్టజీవుల జీవితాల్లో వెలుగు వస్తాయని, ఈ దేశంలో వర్గ పోరాటం ద్వారానే అది సాధ్యమని అందుకు పేద బడుగు బలహీన వర్గాలంత ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చౌదరి సంపత్, గట్టు సతీష్, స్థానిక నాయకులు శ్రీనివాస్, గట్టు తిరుపతి ,నెల్లి శ్రీనివాస్ ,గంగారం టి. అనిల్, జి. చిరంజీవి, ఏ. ఐలయ్య, ఎన్. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మనకొండూరు మండల భీమ్ ఆర్మీ అధ్యక్షుడు నేలవేణి ఉదయ్..

మానకొండూర్, ప్రభాతవార్త:




మానకొండూర్ మండల భీమ్ ఆర్మీ అధ్యక్షుడిగా పచ్చునూర్ గ్రామానికి చెందిన నేలవేణి ఉదయ్ నీ ఏకగ్రీవంగా నియమించిన్న ట్లు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ సోమవారం తెలిపారు. నా పై నమ్మకంతో నాకు నూతన బాధ్యతలు అప్పగించిన, నా నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు. మహనీయులు చూపిన మార్గం లో నడుస్తూ, యువతలో చైతన్యం కల్పిస్తూ భీమ్ ఆర్మీ నీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# చేపల కోసం చెరువు నీళ్లు తోడేస్తున్న కాంట్రాక్టర్

## తోడకం ఆపక పోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామంటున్న రైతులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చేపల కోసం చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లోని ఊర చెరువులోని నీటిని సోమవారం రోజున కాంట్రాక్టర్ తోడేస్తున్న సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు, రైతులు ఘటన స్థలానికి వెళ్లి నీటిని తోడే ప్రక్రియను ఆపి పోలీసులకు సమాచారం అందించినట్లు ప్రభాత వార్తకు తెలిపారు. నీటిని తోడేస్తున్న పైపులను తొలగించి గ్రామ పంచాయతీ కార్యాలయం లో వేసినట్లు వారు తెలిపారు. వేసవి కాలం లో చెరువు లో నీటిని ఖాళీ చేస్తే వ్యవసాయ బావులు పూర్తిగా ఎండిపోతాయని, పశువులకు సైతం త్రాగటానిక నీటి కొరత ఏర్పడుతుందని, నీటిని తోడే ప్రక్రియ ఇప్పటికైనా ఆపకపోతే కాంట్రాక్టర్ పై వంద మంది రైతులతో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రైతులు అంటున్నారు. కాంట్రాక్టర్ చెరువు లోని చేపలు మాత్రమే పట్టుకోవాలని, నీటిని తోడి చెరువును ఖాళీ చేసే అధికారం లేదని అంటున్నారు. చెరువుల పరి రక్షణ కు సంబందించిన అధికారులు వెంటనే స్పందించాలని రైతులు వేడుకుంటున్నారు.



# ఉపాధ్యాయులు వృత్యాంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, ఎస్జీటీ ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీలకు ఈనెల 20 నుంచి 25 వరకు నిర్వహించే 5 రోజుల పాటు నిర్వహించే వృత్యాంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వి పావని సోమవారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు. వీరు మాట్లాడుతూమండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ శిక్షణ నిర్వహించబడునని చెప్పారు. కావున ఉపాధ్యాయులందరూ సకాలంలో హాజరు కావాలని వారు కోరుతున్నారు.

# గూడూరులో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్స వం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గత మూడు రోజుల నుండి ప్రారంభమైన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్స వంలో భాగంగా శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ దాత పాక బుచ్చక్క ఓదెలు, వారి కుటుంబ సభ్యుల నివాసం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం విగ్రహాలకు జలాధివాసం కార్యక్రమం నిర్వహించారు. గౌరీ గణపతి పూజ, స్వస్థ పుణ్యాహవాచనము, యాగశాల ప్రవేశం, ఆవాదిక వంటపారధన, అగ్ని ప్రతిష్ట, హిఘ్నాది హోమ కార్యక్రమాలు ప్రతిష్టాచార్యులు వీరశైవ ఆగమ పండితులు పురోహిత రత్న భిరుదాంకితులు మఠం విజయ్ కుమార్ స్వామి, గిరిమఠం సంపత్ కుమార్ స్వామి, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్ లచే చేపట్టారు. ఆదివారం విగ్రహాలకు దాన్యాధివాసం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం 8.05 నిమిషాలకు వేదపండితుల, మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. శ్రీ అభయాంజనేయ స్వామి వైభోగంగా కొలువు దీరారు. గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కొరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలతో శ్రీరామ జయరామ జయ జయ రామా అంటూ ఆంజనేయస్వామి నామస్మరణతో గ్రామ వీధులు మారుమ్రోగాయి. వేలాది మంది వీక్షిస్తుండగా శ్రీ అభయాంజనేయ స్వామి వారు అంగరంగ వైభవంగా కొలువు దీరారు. విగ్రహ ప్రతిష్టాపనకు తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఉత్స వ కమిటి ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి మహాఅన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయస్వామి ఉత్స వ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, వేదపండితులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## -- పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్స వం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కాంట్రిబ్యూషన్ చేసిన సాంబయ్య, రవి, హరీష్‌ల నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 40 లక్షల రూపాయలు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. గుడి నిర్మాణంలో కష్టపడిన హరీష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపి, ఆలయ నిర్వహణ బాధ్యతను గుర్తు చేశారు. అదే విధంగా గ్రామ శివాలయ అభివృద్ధికి తన వంతు సహాయం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రవీందర్, లక్ష్మణ్ రావు, తక్కలపల్లి సత్యనారాయణ రావు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-- ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి.... కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్....**

గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించినందుకు ఆలయ కమిటి, గ్రామ ప్రజలందరికి ప్రణవ్ అభినందనలు తెలిపారు. తన తాతగారి పేరున ధ్వజస్తంభాన్ని అందజేసినట్లు తెలిపారు. తను ఆంజనేయస్వామి భక్తుడినని పేర్కొన్నారు. అర్చకులు శివాలయ అభివృద్ధి గురించి అడగగా గ్రామ పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, విష్ణుదాసు వంశీధర్ రావు, పోడేటి బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని మాదన్నపేట గ్రామంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ పనులు చేయించారని, అట్టి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు గీత పారిశ్రామిక సహకార సంఘం మాదన్నపేట అధ్యక్షులు రఘుపతి తెలిపారు. సిజిపి గ్రాండ్ ఎండోమెంట్ శాఖ ద్వారా 12 లక్షల రూపాయలు మంజూరు కాగా నాణ్యత పాటించకుండా నాసిరకం సరుకులతో అసంపూర్తిగా నిర్మాణం చేశారని, అందుకు కాంట్రాక్టర్ ఎంబి రికార్డు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ చంద్రమౌళి, చీకట్ల నారాయణ, కత్తి రమేష్, కొత్తకొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ముఖరంపుర లోని భవిత సెంటర్ ను సోమవారం సందర్శించారు. పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలన్నారు. భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి జూన్ 1 నుండి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడిఓ కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.



# అతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

# పుకార్లు నమ్మొద్దు

### అనర్హులను ఎంపిక చేసి అభాసుపాలు కావొద్దు

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచన

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

అతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 60 మంది లబ్ధిదారులకు రూ.15.49 లక్షల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తొలి దఫా అతి పేదలకు జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం మరో విడుతలో తప్పకుండా వారికి చోటు కల్పిస్తామన్నారు. ఈ విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళ గురి చేస్తున్నారు. అధికారులు కూడా అర్హులనే లబ్ధిదారులకు ఎంపిక చేయాలని, అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసి అభాసుపాలు కావొద్దని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించే ఆర్థిక సహాయాలను ఏ మాత్రం జాప్యం లేకుండా చెక్కులు పంపిణీ చేస్తున్నామని చెక్కుల పంపిణీని వేగవంతం చేశామని, ఇప్పుడు 15 రోజులకోసారి చెక్కులు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను ప్రజలు ముఖ్యంగా రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 23న మండలంలోని తాడికల్, ఆముదాలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణప్రసాద్, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, మొలంగూరి సదానందం, ఎండీ ఖాజామొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకు

# ప్రయోగశాలలే మూలం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

*మానకొండూర్, ప్రభాతవార్త:*

విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకు ప్రయోగశాలలే కేంద్ర బిందువు అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు ప్రయోగశాలలోనే జరుగుతాయనని, ఈ పాఠశాలలో ప్రయోగశాలను నూతనంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు ప్రయోగశాల వేదిక కావాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోండ్ర సురేష్, పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, ఖుర్ర శ్రీధర్, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి శ్రీనివాస్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, బాకారపు రమేష్, కె.చిరంజీవి, బోళ్ల మురళీధర్, ఆకుల నర్సింగరావు, శ్యామ్, వరహాలచారి, బక్కారెడ్డి, బి.సునిల్, రామగిరి సంతోష్, గుడాల మహేందర్, సంపత్, శ్రీనివాస్,.బాపురావు, చలిగంటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు...లింగాపూర్ లో..ఆరోగ్య ఉపకేంద్రానికి భూమిపూజ..మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి పల్లెలో ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఖుర్ర శ్రీధర్, కోండ్ర సురేష్, కనకం అశోక్, తాళ్ల పెల్లి సంపత్, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి శ్రీనివాస్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, బాపురావు, కనకం కుమార్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్ర,సాంకేతిక రంగాల్లో

# విద్యార్థులు రాణించాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ గది నిర్మాణ



పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఈ సైన్స్ ల్యాబ్ ను ఉపయోగించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోనిలక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గవ్వ రాజేందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్. కొండల్ రావు, మాచర్ల అంజయ్య, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేష్, అట్ల అనిల్, సమద్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ

# మహోత్సవం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

# సత్యనారాయణ

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

మండలంలోని కన్నాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ వాలీ సుగ్రీవాంజనేయస్వామి దేవాలయంలో తాటికొండ సదానందం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ జరిగింది ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్నాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి కనురెప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# దేశానికి అన్నంపెట్టే ఆ చేతులే.. ప్రాణాలను హరించద్దు..

### బాధ్యత మనదే.. ప్రాణాలు మనవే.. ఏసిపి శ్రీనివాస్‌జీ

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
దేశంలో 140కోట్ల ప్రజానికానికి అన్నం పెట్టేది.. రైతన్నలు. బార్డర్‌లో దేశ శాంతి భద్రతలు కాపాడేది మన సైనికులు. అందరికి అన్నం పెట్టే ఆ చేతులే ప్రజల ప్రాణాలు హరిస్తే.. చట్టరిత్యా నేరం అవుతుంది. అందుకే యావత్తు రైతాంగం రైతులు పండించిన వరిధాన్యాన్ని ఇతర వ్యవసాయ ఉత్పత్తులను రోడ్లపైన ఆరబోయకండి. ప్రమాదాలకు మీరే కేంద్ర బిందువు కాకండి.. ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని యావత్ రైతాంగానికి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. సోమవారం ఏసిపి శ్రీనివాస్‌జీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రోడ్లపై రైతులు వడ్లు ఆరబెట్టడం వల్ల వాహనాదారులకు ప్రమాదకరంగా మారిందని, ఇటీవల హుజూరాబాద్ డివిజన్ పరిధిలో పలు ప్రమాదాలు జరిగాయని ఆదివారం వీణవంక మండలంలో ఆరబెట్టిన ధాన్యం మూలంగా మోటార్ సైకిల్ ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలైనారని ఏసిపి శ్రీనివాస్‌జీ ఆవేదన వ్యక్తం చేసారు. రక్తాన్ని చెమటగా మార్చి పంట పండించిన రైతన్నలు ఆ చేతులతో అన్నం పెట్టి అదే చేతులతో రోడ్లపై ధాన్యం అరబోసి ప్రాణాలను హరించడం సబబుకాదన్నారు. రైతులు జాగ్రత్తగా గ్రామాలలో ఉన్న మైదాన ప్రాంతాలలో, ఐకెపి సెంటర్‌లలో వేసవి కాలం కావడంతో ప్రభుత్వ పాఠశాలల మైదానాలు ఖాళీగా ఉన్నాయని అక్కడ ఆరబెట్టుకోవాలని ఏసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. రైతులు ఎక్కడ కూడా రోడ్లపై ధాన్యం పోయకుండా పెద్ద మనస్సుతో సహకరించాలని ఆయన కోరారు. రోడ్లపై ధాన్యం కుప్పలు నిల్వ చేయడంతో రాత్రి వేళల్లో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే పలు చోట్ల ప్రాణాలు పోయాయని ఏసిపి ఆవేదన వ్యక్తం చేసారు. సాధ్యమైనంత వరకు రైతులు కళ్లాల వద్దనే ధాన్యం అరబోసుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యం నిల్వల వల్ల ప్రమాదాలు జరిగితే కేసుల పాలవుతారని, చట్టరిత్యా చర్యలు తీసుకోవల్సి వస్తుందని శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. ఇకపై రైతులు ఎవరు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకూడదని, ఒకవేళ ఆరబోస్తే కేసులు పెడుతామని ఆయన అన్నారు. రైతులపై పోలీసులకు అపారగౌరవం ఉందని, ఆ గౌరవాన్ని రైతులు కాపాడుకోవాలని ఏసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. మన భద్రత.. మన బాధ్యత, మన తప్పుల వల్ల ఇంకెవరి కన్నీళ్లకు మనం కారకులం కాకుడదని ఏసిపి శ్రీనివాస్‌జీ రైతాంగానికి విజ్ఞప్తి చేసారు.








**కొయ్యకాలు తగలబెట్టకండి.. వాతవారణం కలుషితం.**

రైతులు వేసంగి పంట పొలాలు కోతలు పూర్తికావస్తుండడంతో హార్వేస్టర్లు కోసిన వరికోతల వల్ల 60శాతం వరి గడ్డి మాత్రమే కటింగ్ కావడం, మిగత 40శాతం పంట పొలాలతో ఉండిపోవడంతో రైతులు చాలా మంది అవగాహన లేక ఆ కొయ్యకాలుకు నిప్పుపెడుతున్నారని దాని వల్ల పెను అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉందని, పలు ప్రాంతాలలో కొయ్యకాలుకు నిప్పు పెట్టడం వల్ల అందులో చిక్కుకుపోయి, రైతులు, పశువులు గతంలో మృతి చెందిన సంఘటనలు కొకొల్లాలు ఉన్నాయని, ఎవరు కూడా కొయ్యకాలుకు నిప్పు పెట్టకూడదని ఏసిపి శ్రీనివాస్‌జీ రైతులకు విజ్ఞప్తి చేసారు. పంట పొలంలో కొయ్యకాలు తగలబెడట్టడం వల్ల పంటలకు మేలు చేసే బ్యాక్టీరియాలు, మేల్ చేసే పురుగులు అంతరించిపోతాయన్నారు. అదే కొయ్యకాలును వర్షాలు పడ్డాక రైతులు కలియదున్నితే మంచి సారవంతమైన సేంద్రియ భూమిగా మారుతుందన్నారు. నిప్పు పెట్టడంలో వందలాదిఎకరాలలో తగలబడిపోయే కొయ్యకాలు చుట్టు పక్క పరిసర గ్రామాలకు పొగ, దుమ్ముతో చెలరేగి వాతవారణం పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం పొంచిందన్నారు. రైతులు పొలాలలో కొయ్యకాలు తగలబెట్టకూడదని ఏసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు.




# అయ్యో పాపం.. పక్షం రోజుల తహసిల్దార్ కొలవులు.. అంతలోనే బదిలీలు..


*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పరిపాలన నియమాలు గ్రామీణ ప్రాంతాలలోని గడప గడపకు చేరవేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగులకు రెండు సంవత్సరాలకు ఒకమారు.. ఉద్యోగాలలో బదిలీలు ఉంటాయి. అందెంటో..? మరి పాపం 15రోజుల (పక్షం) క్రితం కరీంనగర్ జిల్లాలో తహసిల్దార్ల బదిలీలు ముమ్మరంగా జరిగాయి. హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో జమ్మికుంట, వీణవంక, శంకరపట్నం మండలాలలో పక్షం రోజుల క్రితమే తహసిల్దార్లు బదిలపై వెళ్లారు. జమ్మికుంట తహసిల్దార్ శంకరపట్నంకు బదిలకాగా, జమ్మికుంట తహసిల్దార్‌గా శంకరపట్నం నుండి రాజు జమ్మికుంటలో బాధ్యతలు చేపట్టారు. వీణవంక మండల తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ బదిలీ కాగా, ఆయన స్థానంలో దూలం మంజుల వరంగల్ జిల్లా నుండి వీణవంకకు వచ్చింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో 15రోజుల వ్యవధిలో తహసిల్దార్లు బదిలీలు కావడం చర్చానీయాంశంగా మారింది. వచ్చిన అధికారులు రాజకీయ పార్టీల నేతలకు గిట్టలేదా..? ప్రజసంక్షేమానికి వారు పాటుపడారా..? ఇంతలోనే అంత పెనుమార్పులు ఎందుకు వచ్చాయి. వారు బదిలీపై వచ్చేందుకు వారి సమర్థత, వారి దక్షత జిల్లా అధికార యంత్రాగానికి తెలియదా..? నాయకులకు తెలియదా..? జమ్మికుంట, వీణవంక, శంకరపట్నం మండలాలు ఆర్థికంగా భూముల ధరలకు రెక్కలు రావడంతో నాయకులు వారికి నచ్చిన వారిని తెచ్చుకుంటున్నారా..? అనేక చర్చోప చర్చలు హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నాయి. నెంబర్ ఎ1/1130/2025 ప్రొసిడింగ్ నెంబర్‌తో 19వ తేదిన అడిషనల్ కలెక్టర్ కరీంనగర్ పేరిట ఉత్తర్వులు జారీ కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. జమ్మికుంటకు సిద్దిపేట నుండి ఎన్ వెంకట్ రెడ్డి, వీణవంకకు పెద్దపల్లి నుండి ఎ రజిత, శంకరపట్నంకు సిద్దిపేట నుండి కె సురేఖ బదిలీ అయి వచ్చారు.


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, KARIMNAGAR
Present: PAMELA SATPATHY, I.A.S.

# మాది ఫాంహౌస్ పాలన కాదు.. కాంగ్రెస్ ప్రజాపాలన..

### ఆశీర్వదించండి.. చెక్కుల పంపిణీలో ఒడితల ప్రణవ్

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
ప్రజాపోరాటాల ద్వారా కష్టపడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు ఫాంహౌస్ పాలన పూర్తిగా కరాబు చేసింది. అవినీతి అక్రమాలతో కూరుకుపోయింది. స్కాంలకు అలవాటు పడ్డ అనాటి బిఆర్ఎస్ పార్టీ ధన సంపాదనే ధ్యేయంగా కొనసాగింది. కన్నెర్ర చేసిన రాష్ట్ర ప్రజలు పాతాళ లోకానికి తొక్కడంతో ఇందిరమ్మ కలలు కన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టడంతో సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఇలాంటి ప్రజాప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హుజూరాబాద్ మండలంలోని 57మంది లబ్దిదారులకు 22లక్షల 48వేల 500 రూపాయల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆశేషంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు పేదల పక్షాన అణగారిన ప్రజల పక్షాన నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికి వారి గడపలకు చేరాలన్న లక్ష్యంతో గ్రామస్థాయి నుండి రాష్ట్ర సచివాలయం వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఏనాడో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అధికారంలో ఉన్న అనాటి ప్రభుత్వ విప్ నిర్మించిన ఇండ్లను ఎందుకు ప్రజలకు పంచలేకపోయారో.. ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు జవాబు చెప్పాలని ఒడితల ప్రణవ్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో నాటి ఎన్‌టిఆర్ ప్రభుత్వం నుండి నిన్న, మొన్నటి బిఆర్ఎస్ ప్రభుత్వం వరకు దొడ్డు కోపన్ బియ్యం ఇచ్చిన విషయం అందరికి విధితమేనని. ఇక నుండి గరిబోళ్ల ఇండ్లలో కూడా సన్నబియ్యం వండుకుని భోజనం చేయాలని ముఖ్యమంత్రి మదిలో మెదిలిన బలమైన సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న ఆధారణను చూసి ఓర్వలేక కాంగ్రెస్, బిజెపి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ప్రణవ్ బాబు నిప్పులు చెరిగారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఓర్వలేకపోతున్నాడని, అందులో భాగంగానే నిరాధరపు అరోపణలు చేసి, సోషల్ మీడియాలో హైలెట్ కావాలని చూస్తున్నాడని ప్రణవ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే అన్ని స్కీంలను ప్రవేశపెట్టి ప్రజల అధారణ పొందిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రణవ్ అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలను చూసి, దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం తెలంగాణ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. రాబోయే 2-3 నెలల్లో రెండోవ దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభమవుతాయని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ, సన్నధాన్యానికి బోనస్ తీసుకున్న రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రజల అభివృద్ది కోసం పాటుపడలే తప్ప.. హైద్రాబాద్‌లో రీల్స్ చేసుకుని, సోషల్ మీడియాలో పోస్టులు చేసి లైకులు పొందాలని చూడడం సిగ్గుచేటన్నారు. చిల్లర, మల్లర తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ప్రణవ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వద్దూరి విజయ్‌కుమార్, మార్కెట్ మాజీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ కొలిపాక శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ సజ్జు, మాజీ ఉప సర్పంచ్ మ్యాడద విద్యాసాగర్ రెడ్డి, పుల్ల రాధ, వసీం, గద్దల శ్రీధర్, దుబాసి స్వరూపలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# జమ్మికుంట పట్టణ సిఐని సన్మానించిన విపిఎస్..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ సిఐగా రెండు రోజుల క్రితం కొత్తగా వచ్చిన రామకృష్ణ గౌడ్‌ను సోమవారం ప్రముఖ వ్యాపారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినిశెట్టి ప్రకాష్ (విపిఎస్), అంకూషాపూర్ మాజీ సర్పంచ్ బామండ్లపల్లి శంకర్‌రావులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వ్యాపారి విపిఎస్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో శాంతి భద్రతల విషయంలో ఒక బాధ్యత గల పౌరునిగా తమ సంపూర్ణ సహాకారం ఉంటుందని విపిఎస్ అన్నారు. పోలీసు స్టేషన్ చేపట్టే సామాజిక కార్యక్రమాలలో జమ్మికుంట పట్టణంలోని వ్యాపార, వాణిజ్య వర్గాలు అందరం అండదండగా ఉంటామని ప్రకాష్ అన్నారు.



# సమర్ధవంతంగా ఎన్నో రెస్క్యూలు చేసిన ఘనత సింగరేణి మైన్స్ రెస్క్యూది

**సింగరేణి డైరెక్టర్ పిపి అండ్ పా కె.వెంకటేశ్వర్లు**
**ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు డిజాస్టర్ మేనేజ్మెంట్‌పై శిక్షణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



130 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సింగరేణిలో ఎన్నో విపత్తుల సమయాల్లో సమర్ధవంతంగా రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహించిన ఘనత సింగరేణి మైన్ రెస్క్యూకు ఉందని సింగరేణి డైరెక్టర్ పిపి అండ్ పా కె.వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 మైన్ రెస్క్యూ స్టేషన్‌లో విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ పిపి అండ్ పా కె.వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికి 100 మంది చొప్పున ఒక్కొక్క బ్యాచ్‌కి 3 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ 36 రోజుల వ్యవధిలో 1200 మంది సిబ్బందికి వివిధ విపత్తు నిర్వహణ పరికరాలు, అధునాతన రెస్క్యూ పద్ధతుల వాడకంపై అవగాహన, రెస్క్యూ, రికవరీ విధానాలను, అలాగే విపత్తు పరిస్థితులలో కీలకమైన అత్యవసర గాయాల చికిత్స పద్ధతులను ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. జీఎం రెస్క్యూ సర్వీసెస్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదం, భవనం కూలిపోవడం, గని విపత్తు రక్షణ, ప్రథమ చికిత్స విధానాలను కవర్ చేస్తూ కార్యక్రమంలో చేర్చబడిన వివిధ అంశాలు, ఆచరణాత్మక సెషన్‌లను వివరించడం జరుగుతుందని తెలిపారు. గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ వెంకట్ రాములు మాట్లాడుతూ సింగరేణి మైన్ రెస్క్యూ శిక్షణ అందించడం ద్వారా విపత్తు నిర్వహణలో సిబ్బందికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పాల్గొనేవారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం క్వాలిటీ డి.ఎల్.ఆర్.బైద్య, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, రెస్క్యూ సిబ్బంది ఉన్నారు.

# ప్రజల సమస్యలే ఎజెండాగా కృషిచేసిన కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలే ఎజెండాగా తన జీవితాంతం కృషిచేసిన కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యం రావు అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బస్టాండ్ సిపిఎం జెండా వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య బాల్యం నుండే సామాజిక, ఆర్థిక సమస్యలపై తన గ్రామంలోనే పోరాటాలు ప్రారంభించారని, కుల వివక్షకు వ్యతిరేకంగా, కూలీ పోరాటాలు, భూ పంపిణీ పోరాటా లాంటివి నిర్వహించారని, స్వాతంత్రోద్యమం లో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారని, పార్లమెంటుకు, అసెంబ్లీకి ఎన్నికై ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యలపై ప్రస్తావించారని, అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి తన నిరాడంబర జీవితానికి సమాజానికి తెలియజేశారని, పిల్లలు పుడితే సమాజానికి ఇచ్చే సమయం తగ్గుతుందని ముందే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొన్న త్యాగశీలని అన్నారు. తన వారసత్వంగా వచ్చిన సుమారు 300 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. ప్రజా పోరాటాలు, సాయుధ పోరాటం, పార్లమెంటరీ రంగలలోనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారని, పార్టీ అప్పజెప్పిన ఏ బాధ్యత అయినా చిత్తశుద్ధితో నిస్వార్థంగా పని చేశారని తెలిపారు. నేడు కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను చీల్చి, అస్కలెన ప్రజా సమస్యలను వెలుగులోకి రాకుండా కార్పొరేట్, మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నాయని, ఈ తరుణంలో సుందరయ్య స్ఫూర్తితో నిరంతరం ప్రజా ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి, ప్రజలను చైతన్యపరిచి సమసమాజ స్థాపన కోసం కృషి చేయడమే సుందరయ్యకి అర్పించే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్ జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి, సిపెల్లి రవీందర్, నాయకులు మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, ఆది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గడించిన వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 40శాతం వాటా చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో గడించిన వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 40శాతం వాటా చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, (పా) కొప్పుల వెంకటేశ్వర్లుకు సోమవారం ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ ఇప్పటి వరకు వాస్తవ లాభాలు ప్రకటించలేదని, ఇంకా జాప్యం చేయకుండా ప్రకటించి, కార్మికులకు 40శాతం వాటాను పంపిణీ చేయాలని ఈ వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, నాయకులు కర్రావుల మహేష్, సాయవేణి సతీష్, రౌతు రమేష్, దొనికెల రమేష్, తిరునహరి కిరణ్ ఖుమార్, సల్ల వేణు, పాక కృష్ణ, కందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం మందులు సరఫరా చేసేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలి

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆసుపత్రుల్లో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు నిరంతరం మందులు సరఫరా చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి భూపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో దాదాపు 40 వేల మంది ఉద్యోగులు, 83 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని, వీరిలో చాలా మంది సింగరేణి ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారు పేర్కొన్నారు. వీరిలో కొందరు కంపెనీ ఆసుపత్రుల్లో ఔట్ పేషంట్ ట్రీట్మెంట్‌తోపాటు నెల వారిగా వాడే బిపి, షుగర్, గుండె, మోకాళ్ల నొప్పులకు సంబంధించిన మందులు వాడుతున్నారని, మరికొంత మంది తమ స్వగ్రామాల్లో నివసించడం, కొంత మంది తమ పిల్లలు పని చేసే నగర్కాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం లాంటి పట్టణాల్లో వారిపై ఆధారపడి నివసిస్తున్నారని వారు తెలిపారు. వీరు ప్రతి నెల కంపెనీ దవాఖానకు వచ్చి మందులు తీసుకోవడం జరుగుతుందని, ఈ మధ్యన సింగరేణి మందులు తగినంత సరఫరా లేనందువల్ల కొరత ఏర్పడిరదని, మందుల కొరత వలన ఆసుపత్రి సిబ్బంది నెలకు సరిపడా మందులు ఇవ్వకపోవడంతో వారానికి ఒక సారి ఆసుపత్రులకు రావలసి వస్తుందని, తమ అవసరాలు తీర్చని పెన్షన్, వయోభారంతో బ్రతుకుతున్న విశ్రాంత ఉద్యోగులు ప్రతి వారం కంపెనీ ఆసుపత్రికి రావడం కష్టంతో కూడుకున్న వ్యవహారమని, సింగరేణి యాజమాన్యం మానవతా దృష్ట్యా ఆలోచించి ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు నిరంతరం మందులు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టి వారిని ఆదుకోవాలని కోరారు.




# ప్రజల అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

**గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



నిరుద్యోగ యువతీ, యువకులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక గ్రంథాలయానికి టిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తానిపర్తి తిరుపతిరావు ఆధ్వర్యంలో 50 వేల రూపాయల విలువ గల వివిధ రకాల పుస్తకాలను గ్రంథాలయానికి అన్నయ్య గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక గ్రంథాలయాన్ని నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. గ్రంథాలయాలలో డిజల్ డిజిటలైజేషన్ ఏర్పాటు చేసి అన్ని వసతులతో పాటు నెట్ సౌకర్యం కల్పించామని నిరుద్యోగ యువతీ యువకులు గ్రంథాలయాలను సందర్శించి తమ మేధాశక్తిని పెంపొందించుకొని వివిధ ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన పుస్తకాలను సైతం గ్రంథాలయాలలో అందుబాటు ఉంచామని పేర్కొన్నారు. టి టి ఆర్ అధ్యక్షుడు మాట్లాడుతూ టి టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇక నుండి సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు నిరుపేదలను ఆదుకుంటామని, సేవా కార్యక్రమాలలో టిటిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ప్రజలకు అండగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరనిస్ట్ దీప, టిటిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రావు పేట గ్రామంలో చోరీ

## 5 తులాల బంగారం, 15 తులాల వెండి అపహరణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలోని పోస్టాఫీస్ ప్రాంతంలో గల సింగ్ సురేష్ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుని వివరాల ప్రకారం గత శుక్రవారం బంధువుల ఇంట్లో పెళ్లి ఉండడంతో మంచిర్యాలకు వెళ్లారు. వివాహ వేడుక ముగించుకొని సోమవారం ఇంటికి రాగా తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్టు గుర్తించారు. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న సుమారు 5తులాల బంగారం, 15 తులాల వెండి, 7వేల నగదు అపహరించుకు వెళ్లినట్లు వాపోయాడు. దొంగతనం జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. బాధితుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న వినోద్ కుమార్

**మల్యాల, ప్రభాతవార్త:**



ప్రముఖపుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం బిఆర్ఎస్ నాయకులు, కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు,అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాథమిక కల్పించి, కొండగట్టు ఆలయ అభివృద్ధికి 100 కోట్ల మంజూరు చేసిందని అన్నారు, ఎంతో పురాతనమైన కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధి ఎంతో జరగాల్సి ఉందని, అనునిత్యం భక్తుల సంఖ్య పెరిగిపోతుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలయ అభివృద్ధి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత మాజీ జెడ్పిటిసి రామ్ మోహన రావు, మండల బిఆర్ఎస్అధ్యక్షులు జనగాం శ్రీనివాస్,నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, తాటిపాముల రాజేందర్, మిల్కురి మల్లారెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

## ఏపీఈసెట్ ఫస్ట్ ర్యాంక్ విద్యార్థికి అభినందన

**రామడుగు , ప్రభాతవార్త:**



జేఎన్టీయూ అనంతపూర్ ఏపీఈసెట్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్రూ మెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన పెద్దిగారి రాకేష్ ను సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ హెచ్ఎం ఉప్పల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పల సత్యం సోమవారం అభినందించారు. రాకేష్ పదో తరగతి స్థానికంగా ఉన్న సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో పూర్తిచేయగా సికింద్రాబాద్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో పాలిటెక్నిక్ చదివాడు. ఫస్ట్ క్లాస్ నుంచి చదువులో ముందంజలో ఉండే రాకేశ్ ఇంజినీరింగ్ లో ఫస్ట్ ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు.

## నేడు నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

నేడు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా





అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్ ఒక సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా నేడు జరగాల్సిన సమ్మె వాయిదా వేసి నిరసనలు చేపట్టాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. లేబర్ కోడ్స్ రద్దు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, బొగ్గు గనుల అమ్మకాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్స్ విధానాన్ని అమలు చేయాలని, కనీస పెన్షన్ 9వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తిస్తూ కనీస వేతనం అమలు చేయాలని, హమాలీ, బీడీ, భవన నిర్మాణం, ఆటో అండ్ మోటార్ తదితర రంగంలో పనిచేస్తున్న సంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్లపై నేడు నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు .

## మాజీ మంత్రి కొప్పులపై అడ్లూరి వ్యాఖ్యలు అర్ధరహితం

**రెవెన్యూ డివిజన్,డిగ్రీ కళాశాల,సినరేజి ప్లాంట్ ఎందుకు ఏర్పాటు చేయలేదో ప్రభుత్వ విప్ చెప్పాలి**

**గొల్లపల్లి , ప్రభాతవార్త:**



ధర్మపురి లో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారని అందరికి తెలిసిన విషయమన్నారు.2023లో ప్రజలను తప్పుదోవ పట్టించి బట్టలు చింపుకొని,ఏడ్చి సానుభూతితో గెలిచిన మీరు అభివృద్ధి ని మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో చూపించడం లేదని వినతిపత్రాలతోనే కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప ఇప్పటివరకు ఎక్కడ తట్టెడు మట్టి పోయలేదని గొప్పలు చెప్పడం తప్ప అభివృద్ధి జాడ లేదన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి మాజీ మంత్రి 17 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేస్తే మీరు మంజూరు చేశారని చెప్పుకుంటున్నది వాస్తవం కాదా. వెలగటూర్ మండలంలో శాఖపూర్ లో నీళ్లు లేక జనం అల్లాడుతుంటే అది కనిపించడం లేదా అన్నారు. వెలగటూర్ మండలానికి అగ్రికల్చర్ కాలేజీని తీసుకువచ్చిన ఘనత కొప్పుల ఈశ్వర్ దని ప్రభుత్వం అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాలేజీలు తీసుకువచ్చినట్టు జీవో కాపీ చూపిస్తే దేనికైనా సిద్ధమన్నారన్నారు. దళితులకు పెద్దపీట వేసిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ దని ప్రస్తుత ప్రభుత్వంలో ఒక దళిత ఎంపీ ని సరస్వతి పుష్కరాల సాక్షి గా ప్రోటోకాల్ పాటించకుండా అవమానించిన చరిత్ర మీ పార్టీకే దక్కుతుందని అన్నారు ఇకనైనా మాజి మంత్రి కొప్పుల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని హుందాగా వ్యవహరిస్తూ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,చంధోలి పాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎరవేణి రమేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కోమల్ల జలందర్, మాజి ఉప సర్పంచ్ లు మారం రాజశేఖర్,ఎడమల మల్లారెడ్డి,నాయకులు గోలి గంగారెడ్డి, భోజనపు శ్రీనివాస్, పెంచాల తిరుపతి,కలకోట సత్యం, గడ్డం మోహన్ రెడ్డి, బొడ్డు గోపాల్ రావ్, జోగులా మహేష్, ఎరవేణి కన్ను, జనుప లచ్చయ్య, కాల్వ మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించాలని పని చేసిన మహానీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

దేశంలో దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంతో పనిచేసిన మహానీయుడు,ఉద్యమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం ఎన్టీపీసీ, రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కమిటీసభ్యులు ఎన్.బిక్షపతి అన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా రామగుండంలో సిపిఎం జెండాను గుండు కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం అఖిల భారత మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేసి విద్యార్థి, యువజన వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్మించడంలో కీలక భూమిక పోషించినారు. కమ్యూనిస్టు కార్యకర్త ఎలా ఉండాలో ఆచరణలో చూపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళడమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, గుండు కనకయ్య, మామిడి సతీష్, రమేష్, సత్యం తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



## సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం

**సిపిఎం పార్టీ ప్రజాసంఘాల కన్వీనర్ గంగిపల్లి కుమార్**

**చొప్పదండి ప్రభాతవార్త:**



భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో చొప్పదండి మండలంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల కన్వీనర్ గంగి పల్లి కుమార్ అన్నారు ఈ మేరకుసోమవారం రోజున పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగామాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక,కర్షక ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు.సమాజం పట్ల అతనికి ఉన్న ప్రేమ వర్ణించలేనిదని, పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుంది అని కుటుంబ నియంత్రణ చేసుకొని సమాజం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహానీయులని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కనకయ్య చంద్రారెడ్డి శేఖర్ తదితరులు నాగభూషణం కృష్ణ హరి శంకర్ అశోక్ పెద్ది రవి కనకరాజు రమేష్ అంజయ్య కనకయ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవాలయానికి ఫ్యాన్ వితరణ

**చొప్పదండి, ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయం జ్ఞాన సరస్వతి ఆలయం సమీపంలో ఉన్న దుర్గమ్మ దేవాలయానికి ఫ్యాను ను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన దండే వరలక్ష్మి వెంకటేశం దంపతులు ఫ్యాన్ ను వితరణగా అందజేశారు ఈ మేరకు ఆలయ నిర్వాహకులు చీకట్ల లచ్చయ్యకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ క్యాతం పురుషోత్తం క్యాతం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.30లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్లో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.30లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనుల ప్రారంభోత్సవం యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాల్వలింగ స్వామి, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, పాతపల్లి ఎల్లయ్య, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, యుగంధర్, దూళికట్ట సతీష్, నజీముద్దీన్, బాల రాజ్కుమార్, బండి రాము, బిల్ల కొమురయ్య, పబ్బతి లక్ష్మారెడ్డి, నూనె రవి, గంగ మల్లేష్, గోవర్ధన్, శివనాగ్ తదితరులున్నారు.

# కబ్జా అయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని వినతి

రుద్రంగి ప్రభాత వార్త: రుద్రంగి మండల కేంద్రంలోని కబ్జా అయిన భూమిని స్వాదీనం చేసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. 428/23/4 సర్వే నంబర్లు గల గ్రామపంచాయితీకి చెందిన భూమిలో కొందరు ప్రైవేటు వ్యక్తులు తప్పుడు పత్రాలతో ఇండ్ల నిర్మాణం చేపట్టారని, తిరిగి వాటిని గ్రామపంచాయితీకి ఇచ్చేల చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్థుడు పిట్టల నరేష్ అనే యువకుడు గతంలో హైకోర్టులో పిర్యాధు చేయగా స్వీకరించిన హైకోర్టు డిపివో కు విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేయగా 428/2/3/4 సర్వే నంబర్ లో 1.32 గుంటలు గ్రామపంచాయితీకి చెందినదని డిపివో హద్దులు ఏర్పాటు చేసారు. కాగా అట్టి భూమిలో అక్రమంగా నిర్మించిన ఇండ్లు సరియైనవేనా వారి దగ్గర ఏమైన ఆదారాలు ఉన్నయా లేవా నిర్ధారించి 1.32 గుంటల భూమికి ఫిన్సింగ్ ఏర్పాటు చేయాలని తాహసీల్దార్ కు పై అధికారులు ఆదేశాలు జారీ చేసారు. ఇది జరిగి మూడు నెలలైన ఇప్పటికి తాహసీల్దార్ చర్యలు తీసుకోలేదని ఇప్పటికైన త్వరగా చర్యలు తీసుకొని గ్రామపంచాయితీ చెందిన 1.32 గుంటల భూమికి ఫిన్సింగ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణిలో నూతన తాహసీల్దార్ పుష్పలత కు వినతి అందజేసారు. ఎటువంటి చర్యలు తీసుకోకుండా జాప్యం చేసినట్లైతే మళ్ళీ హైకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం నాయకులు గంగం మహేష్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, నాగులపెల్లి రవి, దయ్యాల నారాయణ, ఉప్పులూటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న అపూర్వ సమ్మేళనం

చందుర్తి మే 19 ప్రభాతవార్త: వారంతా 20ఏండ్ల క్రితం కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వృత్తి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలు తదితర కారణాల వల్ల ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. అయినప్పటికీ మళ్ళీ అందరం ఒక్క దగ్గర కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను, అపూర్వ ఘట్టాలను గుర్తు చేసుకోవాలనుకున్నారు. అనుకున్నట్లే అందరూ ఒక్కచోటికీ చేరారు. ఆనాటి మధుర స్మృతులను, తరగతి గదుల్లో చేసిన అల్లర్లను, గురువులు నేర్పిన విద్యను, వారి త్యాగాలను గుర్తు చేసుకుని ఓ వైపు సంతోషాన్ని మరోవైపు భావోద్వేగాలను వ్యక్తం చేస్తూ మళ్ళీ ఒక్కసారిగా వెనకటి రోజుల్లోకి వెళ్ళారు. ఈ అ ఖపూర్వఖ ఆవిష్కరణకు వేదికగా నిలిచింది చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 20042005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ, మొదటి బ్యాచ్ విద్యార్థులందరూ పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసుకుని 20ఏండ్ల తర్వాత అందరూ ఒక్క దగ్గరికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. అప్పటి పరిస్థితులను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను పోల్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ క్రమంలో తమతో కలిసి చదువుకొని అకాల మరణం పొందిన లింగంపల్లి మహేష్, గుంటి సురేష్ తో పాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గెంట్యాల నారాయణ, మాజీ ఎంపీటీసీ చీటి విజయ రావు, ఆనాటి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి ల జ్ఞాపకార్ధంగా విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు.



అనంతరం ఆనాడు విద్య బుద్ధులు నేర్పి ఈనాడు ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన గురువులతో పాటు పాఠశాల అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన వ్యక్తులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి ప్రత్యేక మెమెంటో, పెన్నులను బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్ బాబు, అధ్యాపకులు లక్ష్మయ్య, రజినీ, శ్రీనివాస్, భాస్కర్, మురళీ, సతీష్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం దేవయ్య, మారుపాక లస్మయ్యలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు, అనంతరం పూర్వ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# వేములవాడ వార్త

## మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం పాజుల్ నగర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మడేళ్వేర్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ప్రభుత్వ విప్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## నేడు ముంబాయి బస్సు ప్రారంభం

రుద్రంగి, ప్రభాతవార్త:




చందుర్తి మండల ప్రజల కోరిక మేరకు బస్సు ఏర్పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా నేడు బస్సు ప్రారంభం చందుర్తి మే 19 ప్రభాతవార్త చందుర్తి, రుద్రంగి మండలాల మీదుగా ముంబాయికి బస్సు ప్రారంభించాలని గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కోరిక నేడు నెరవేరనుంది, వేములవాడ నియోజకవర్గం నుండి బతుకుతెరువు కోసం, ఉపాధి నిమిత్తం బొంబాయికి ప్రతిరోజు చాలామంది వెళ్తుంటారు, గత 15 సంవత్సరాల క్రితం వేములవాడ నుండి చందుర్తి రుద్రంగి, కోరుట్ల మీదుగా బొంబాయి, భీవండికి బస్సు సౌకర్యం ఉండేది, ఈ సౌకర్యాన్ని ఆదాయం లేదన్న సాకుతో ఆర్టీసీ అధికారులు తొలగించారు, ఇటీవల ముంబాయి పర్యటనకు వెళ్లిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఇక్కడి తెలుగు ప్రజలు ముంబాయి కి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన ప్రభుత్వ విప్ ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో నాలుగు రోజుల క్రితం రుద్రంగి పర్యటనకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు రోజుల్లో బస్సును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు, ఎట్టకేలకు బుధవారం ఉదయం 12:30 నిమిషాలకు వేములవాడ రాజన్న క్షేత్రం నుండి ముంబా యి బస్సు ప్రారంభించనున్నారు, ముంబై బస్సు కు స్వాగతం తెలిపేందుకు చందుర్తి, రుద్రంగి మండల ప్రజలు సిద్ధమయ్యారు, ఏది ఏమైనా అడిగిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు చందుర్తి రుద్రంగి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, వేములవాడ నుండి ముంబైకి ప్రతిరోజు లహరి స్లీపర్ కోచ్ లగ్జరీ బస్సు ఉంటుందని ఇందులో స్లీపర్ కోచ్ కు ఒక్కరికి 2000, సాధారణ టికట్టు 1500 కల్పించినట్లు వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ తెలిపారు, ఈ అవకాశాన్ని వేములవాడ డిపో పరిధిలో ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి కోడిగుడ్ల పంపిణీ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం రోజున జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో వాలీబాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి కాంగ్రెస్ యువ నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ మామిడిశెట్టి అభిలాష్ కోడిగుడ్లు క్యాంప్ క్రీడాకారులకు 200 కోడిగుడ్లు పంపిని చేయడం జరిగింది. వారికి సమ్మర్ క్యాంపు మరియు స్పోర్ట్స్ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తుమ్మనపల్లి మోహన్ చారి, కర్ణవత్తుల చందు, దేశవేని శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, మంచే రాజేశం, అరిపెల్లి రవి, కాదాస్ రవి, గడ్డం హరీష్, దేశవేని గంగాధర్, ఏనుగందుల సతీష్, కోచ్ అకెనపల్లి దేవయ్య, క్యాంప్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారుల గైర్హాజరు

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేటలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మొత్తం 18 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా, కేవలం తహశీల్దార్‌తోపాటు ఎంపిడిఓ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మాత్రమే పాల్గొన్నారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి దుమ్మా కొడుతుండటంతో ప్రజలు కూడా తమ సమస్యలను విన్నవించుకునేందుకు మండల కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి రాకుండా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లి తమ సమస్యలను కలెక్టర్ ముందుకు విన్నవించుకుంటున్నారు. మండల కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి కొందరు ప్రజలు వస్తున్నప్పటికీ అధికారులు లేకపోవడంతో వారు వెనుదిరుగుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి మండల కేంద్రంలో జరిగే ప్రజావాణి దుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రజావాణి కార్యక్రమానికి పూర్తి స్థాయిలో అధికారులు పాల్గొనేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కొనరావుపేట, ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్ట రామ చంద్రం, బూత్ అధ్యక్షులు దుర్గా శంకర్, యశోద రాజు, ఎద్ల సుధాకర్, దడిగా గంగయ్య, మోత్కు మోహన్, రాంరెడ్డి, నోముల భాస్కర్ రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్, జలంధర్, లంబ వేణు తదితరులున్నారు.



# నేడు ముప్పిరి తోటలో మంత్రుల పర్యట మంత్రుల పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభాత వార్త-ఎలిగేడు:

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న భూభారతి రెవెన్యూ సదస్సుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావులు హాజరవుతున్నారని కోయ శ్రీహర్ష తెలిపారు సోమవారం మంత్రుల పర్యటన ఏర్పాట్లను ముప్పిరీ తోటలో పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండటం వల్ల కూలర్లు మంచినీటి సౌకర్యం విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు సౌండ్ సిస్టం ఇబ్బంది కలవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించార ప్రజలు హాజరవుతున్నందువల్ల ఓ ఆర్ ఆర్ పాకెట్లు మెడికల్ కిడ్స్ ఉండాలని ఆదేశించారు కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దాసరి వేణు ఆర్డిఓ గంగయ్య తహసిల్దార్



బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావులు ఉన్నారు మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

## కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

### -కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలి
### -టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్, స్వీపర్స్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, కార్మికులను కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించకుండా, పిఎఫ్ సరిగా కట్టడం లేదని, రెండు, మూడు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తున్నాడని, కార్మికులు వారానికి ఒకసారి షిఫ్ట్ చేంజ్ కావాలి



కానీ నెలరోజుల దాకా డ్యూటీలు చేయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం వేతనం 15,600 రూపాయలు ఉంటే కేవలం 11,000 రూపాయలు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నాడని ఆరోపిం చారు. జీవో ప్రకారంగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని, శ్రమదోపిడీకి పాల్పడు తున్న కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే టిఆర్ఎస్ డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఈ నెల 22 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

### అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 22 నుంచి 28 వరకు జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 230 గంటల నుండి సాయంత్రం 530 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి ఎంపీని అవమానించిన కాంగ్రెస్ పార్టీ

### - బహుజన్ సమాజ్ పార్టీ మంథని ఇన్‌ఛార్జి జనగామ రవి కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



కాళేశ్వరం సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని బహుజన్ సమాజ్ పార్టీ మంథని ఇన్‌ఛార్జి జనగామ రవి కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న ప్రారంభమైన పుష్కరాలకు సిఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ప్రొటోకాల్ పాటించకుండా ఎంపీ వంశీకృష్ణను అవమానించారని ఆయన ఖండించారు. గతంలో కూడా పెద్దపల్లిలో జరిగిన సభలో ఎంపీ గడ్డం వంశీకృష్ణను ప్రొటోకాల్ నిబంధన పాటించకుండా అవమానించారని గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీకి కొత్త ఏం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని కాంగ్రెస్ పార్టీని వీడాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏట సంపత్ తదితరులున్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ స్వయంబు నాగలింగేశ్వర స్వామి ఆలయ రెండవ వార్షికోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యానంద శంకర భారతి మహాస్వామి చేతుల మీదుగా అత్యంత వైభవంగా శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు సోమ వారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాల యమైన పెద్దపల్లి జిల్లాలోని రాగినేడు గ్రామంలోని శ్రీ స్వయంబు నాగలింగేశ్వర స్వామి దేవాల యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అచ్చులాపురం చెందిన అవధాని దుద్దిల్ల మనోహర్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ సారధ్యంలో గణపతి హోమము, రుద్ర హోమము, నవగ్రహ పూజా కార్యక్రమాలు, వాస్తు పుణ్యాహవచనములు, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణ కర్త తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ పాల్గొని కార్యక్రమాలను నిర్వహించారు. వీరితో పాటు చైర్మన్ పోతరాజుల భూమయ్య, పోతరాజుల అవినాష్, కోలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ రాజన్న సన్నిధికి గడ్డి కట్టలు తరలింపు

### మానవత్వం చాటుకున్న శీలం దంపతులు

రామగిరి ప్రభాతవార్త:



కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ కి చెందిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ దంపతులు తమ పొలం లోని గడ్డిని కట్టలుగా చేసి తన స్వంత ఖర్చులతో ట్రాక్టర్ లో లోడ్ చేసుకొని సోమవారం వేములవాడ రాజన్న సన్నిధిలోని గోశాలకు తీసుకెళ్లారు. వేములవాడలోని గోశాలలో గోవులకు తిండి లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో గత సంవత్సరం పోషణ భారంతో ఆవులను రైతులకు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. రైతులు పొలాల్లో గడ్డి కలబెట్టకుండా గోశాలకు పంపాలని విజ్ఞప్తి చేస్తూ గతంలో వచ్చిన వార్తలను చూసి చలించిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ దంపతులు మానవత దృక్పథంతో తమ వంతుగా మూగ జీవాల గురించి ఆలోచించి గోశాలకు తన స్వంత ఖర్చులతో గడ్డి కట్టలను తీసుకొనివెళ్తునందుకు గ్రామ ప్రజలతో పాటు పలువురు అభినందించారు. వేములవాడ రాజన్న ఆశీస్సులు ఆ కుటుంబానికి కలగాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, కొట్టే రమేష్, గోవింద్, వొడితల శ్రీనివాస్, యాదగిరి ఓదెలు, దేవులపల్లి శంకర్, పడాల ప్రసాద్, వోడితల రవి, ఉదురుకోట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

చందుర్తి మే 19 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో సోమవారం రాత్రి స్థానిక ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లక తప్ప దన్నారు. వాహనాలు నడిపేవారు తప్పకుండా లైసెన్సు కలిగి ఉండి, హెల్మెట్ ధరించాలన్నారు.

## హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం దృశ్య వాహనాల దారి మళ్లింపు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో మంచినీళ్ల బావి సమీపంలోగాంధీనగర్ ఏరియా కేయం95/756 హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల దృశ్య తేది 21/05/2025 నుండి జులై 31/07/2025 వరకు బ్రిడ్జి నిర్మాణ పనులు జరగనున్న ఈ రహదారి గుండా వెళ్లే వాహనాల రాకపోకలు నిలిపివేయడం జరుగుతుందని ఎన్ హెచ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవే డివిజన్ కరీంనగర్ తెలిపారు రాకపోకలకు అంతరాయం కలవకుండా పెద్ద వాహనలు బైపాస్ నిజామాబాద్ జగిత్యాల్ బైపాస్ గుండా ఫోర్ వీలర్ టు వీలర్ వాహనాలను గుట్ట రాజేశ్వర స్వామి దారిగుండా బీట్ రోడ్డు కు మరలించబడును కావున ప్రజలు వాహనదారులు సహకరించాల్సిందిగా కోరారు

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన నిరుపేద కుటుంబాల వారికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. 102 చెక్కులు 31 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర పరిస్థితులలో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారు ఆర్థిక నష్టాల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం వారికి అండగా ఉండటం కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిందనన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ రవీందర్ రావు, ఎంపీవో సురేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, కాసారపు అరవింద్ గౌడ్, నాయకులు లంబ లక్ష్మణ్, రాజేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్ పస్తం నారాయణ, తూర్పాటి అంజన్న, తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు

ధర్మపురి, ప్రభాతవార్త:



గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం హనుమాన్‌జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ధర్మపురిశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈనెల 22న పెద్ద హనుమాన్‌జయంతి ఉత్సవాలు నిర్వహి స్తుండగా దేవాలయంలో భక్తుల సౌకర్యం కోసం చలువ పందిర్లు, క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే గోదావరి నదిలో స్నానమాచరించడానికి అవసరమైన చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ లు పేర్కొన్నారు.

## వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట ఉత్సవాలు



గొల్లపల్లి, ప్రభాతవార్త:

ద్వాదశ జ్యోతిర్లింగ, సహిత మానసదేవి, సంతాన నాగేంద్ర స్వామి ప్రతిష్ట మహోత్సవాలు గత మూడు రోజులుగా నిర్వహిస్తుండగా సోమవారం తో వైభవంగా ముగిసాయి. ఆదివారం సాయంత్రం జ్యోతిర్లింగాల విగ్రహాలతో మంగళ వాయిద్యాలతో మహిళలు మంగళ హారతులతో రాగా గ్రామం లోని వీధులగుండా కూడలిలో గుమ్మడికాయ, టెంకాయలు కొడుతూ శోభయాత్ర నిర్వహించారు. సోమవారం ఉదయం పూజారులు శ్రీ పెళ్లి బ్రహ్మచార్యులు, రేవెల్లి తిరుపతి చార్యులు నిత్యపూజలు నిర్వహించిన అనంతరం శివాలయం ఆవరణలో ద్వాదశ జ్యోతిర్లింగాలు, సహిత మానసాదేవి, సంతాన నాగేంద్ర స్వామి వార్ల విగ్రహాలకు వేద మంత్రోచారనలతోయంత్ర స్థాపన చేసి విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం యాగశాలలో దంపతులచే సామూహిక హోమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు శివాలయంలో ప్రతిష్ఠించిన ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకోవటం వల్ల భారత దేశంలోని 12 జ్యోతిర్లింగాలను దర్శించుకున్న పుణ్యఫలం లభిస్తుందన్నారు. సంతాన నాగేంద్ర స్వామి వద్ద పూజలు చేపించుకున్న భక్తులకు సంతాన ప్రాప్తి లభిస్తుందన్నారు పూజలు అనంతరం. భక్తులకు దాతలచే అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాప కులు నీలి రాయమల్లు, పూజారులు ఎదులాపురం భాస్కరాచారి, కట్ట సత్యనారాయణ చారి, కొత్తపెల్లి తిరుపతి చారి గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## హోరా హోరీగా క్రికెట్ టోర్నమెంట్

బీబీకే ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

విజేతలకు ట్రోఫీలు అందజేసిన గొల్లపల్లి ఎస్సై సతీష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగింది. గెలుపొందిన విజేతలకు గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్ బహుమతి ప్రధానం చేశారు. మండలంలోని భీమ్రాజు పల్లి లో నిర్వహిస్తున్న బి బి కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గత ఐదు రోజులుగా నిర్వహిస్తుండగా ఆదివారం ఫైనల్ లో భీమ్రాజ్ పల్లె, దట్నూర్ తలపడ్డాయి .విజేతగా భీమరాజు పల్లి, రన్నర్ గా దట్నూర్ జట్టు నిలిచాయి చివరి నిమిషంలో ఒక బంతిలో ఆరు పరుగులు తీసి జట్టును గెలిపించిన ఎనగందుల రూపేష్ ను ఎస్సై చిర్ర సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఇరు జట్ల కెప్టెన్లు కంది మహేష్ ,నిశాంత్ మరియు టీం ప్లేయర్లకు ఎస్ఐ చేతుల మీదుగా ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్సై మాట్లాడుతూ బిబి కె ట్రస్ట్ పేరిట సామాజిక సేవలు, యువతను ప్రోత్స హించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ ఫౌండర్ బొమ్మెన కుమార్ ను అభినందించారు. గ్రామీణ యువత ను క్రీడల్లో ప్రోత్స హించడానికి బి బి కే ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలోలీడ్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర సమన్వయ కర్త తాడూరి శ్రీనివాస ఆచార్య జిల్లా కన్వీనర్ డాక్టర్ వంశీ కృష్ణ, మండల కన్వీనర్ తిరుపతి రావ్, కాంగ్రెస్ నాయకులు కిష్టం పేట రమేష్ రెడ్డి, ములకాల శ్రీనివాస్, మద్దూరి నవీన్, నర్సింహా రెడ్డి, రాజలింగ్, సింగారపు దొంగన్న, లచ్చయ్య, కంది సత్తయ్య, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బాధితులకు మాజీ మంత్రి పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. గొల్లపల్లి మండలంలోని దట్నూర్ గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ హనుమాన్లు చిన్నమ్మ, అగ్గిమల్ల గ్రామానికి చెందిన రేచవేణి అంజయ్య లు ఇటీవల అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అగ్గిమల్ల గ్రామానికి చెందిన మల్లెత్తుల మహేష్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా డాక్టర్లు కుడికాలును తొలగించారు. మహేష్ ను మాజీ మంత్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు మనో ధైర్యం కల్పించారు . వెంట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలేందర్, ఫ్యాక్స్ చైర్మన్ గందె మాధవరావు, వైస్ చైర్మన్ రేవెళ్ల సత్తయ్య, మాజీ సర్పంచులు అలిశెట్టి రవీందర్, భలబక్షుల కిషన్, ఆకుల పావని నగేష్ ,మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, యువ నాయకులు కొక్కుఅంజనేయులు, పందిరి రాజయ్య, కొక్కు గంగాధర్, కొలగాని నాగరాజు, రవి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా పోరాడిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:

సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా పోరాడిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని గోదావరిఖని గంగానగర్ సమీపంలోని మల్లు స్వరాజ్యం కాలనీలో కాలనీ కన్వీనర్ అనుమాల మహేశ్వరీ అధ్యక్షతన సోమవారం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హాజరై జెండా ఆవిష్కరించి, మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించిన కూడా పేద ప్రజల పక్షాన, వ్యవసాయ కార్మికులకు రావలసిన పూలు విషయంలో కానీ, దళితుల పక్షాన భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా తిరగబడి భూమిలేని పేదలకు భూమిని పంచాలని నినాదించిన గొప్ప నాయకుడని అన్నారు. ప్రజా శ్రేయస్సు కర్తవ్యంగా నడిచిన నిరాడంబర, నిబద్ధత గల నాయకుడని, అతని ఆశయాలతో మనం కూడా పేదల పక్షాన ఇల్లులేని కుటుంబాలకి అండగా రామగుండం నియోజకవర్గంలోని మల్లు స్వరాజ్యం కాలనీ పేరుతో ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేసుకున్నామని, త్వరలోనే ప్రభుత్వం నుండి పట్టాలు తీసుకొని, పక్కా భవనాలు నిర్మించుకుంటామని తెలిపారు. నిరంతరం సుందరయ్య చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాన్ని చైతన్య దీపికై ముందుకు సాగుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం కాలనీ కమిటీ సభ్యులు క్రాంతి, భాస్కర్, భాగ్యలక్ష్మి, అనూష, సృజన, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

- స్వామివారిని దర్శించుకున్న 63వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దాదాపు 63వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రహరి గోడ నిర్మాణానికి అడ్డు వస్తున్న వారిపై ఎస్పీ కి పిర్యాదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఇంటి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ విషయం లో అడ్డు తగులుతూ అసభ్య పదజాలంతో దూషిస్తున్న వారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు సాయిని నరహరి తెలిపాడు. మండలంలోని చందోలి గ్రామానికి చెందిన నరహరి తన ఇంటి చుట్టూ ఉన్న ప్రహరి గోడ కు గేటు ఫిట్టింగ్ చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన పిట్టల చంద్రయ్య వారి కుటుంబ సభ్యులు గేట్లు ఫిట్ చేయవద్దని ఒకవేళ చేసినట్లయితే చంపుతామని బెదిరించారని బండరాళ్లతో గేటును ధ్వంసం చేశారని బాధితుడు తెలిపారు. వారిపై గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని సమస్య పరిష్కారం కాకపోవడంతో డిఎస్పిని సైతం ఆశ్రయించడం జరిగిందని డీఎస్పీ చెప్పిన సమస్య పరిష్కారం కాకపోవడంతో సోమవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజా వాణి కార్యక్రమానికి మొత్తం 43 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఆర్డీఓలు మధుసుధన్, జివాకర్‌రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**భూభారతి సమస్యలు పరిష్కరించాలి - ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి -కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెకరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పైఅధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించా లన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రజావాణికి 319 దరఖాస్తులు**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సిఏంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఎండపల్లి ,ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, దానికి అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల్లో వచ్చిన అన్ని హామీలను ప్రజా ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరై సుమారుగా 10 లక్షల 94 వేల ఐదు వందల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తుందని రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను దశల వారీగా అమలు చేస్తామని, సంక్షేమంలో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో నరేష్ కుమార్, ఆర్ఐ రాజేశ్వరి, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,ఏ ఏం సి డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, మహ్మద్ బషీర్, భూసారపు భూమయ్య, గుండాటి సందీప్ రెడ్డి,వడకాపురం రవి, కొంగల జగదీశ్వర్‌రెడ్డి, కందికట్లరాజేష్ ,రాజయ్య, చెన్న కుమారస్వామి, గుండ సదానందం చిలుక లింగయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంబంధం లేని విషయాల్లో
# తలదూర్చుతున్న పుట్ట మధు

**- గత పదేళ్లలో దళితులపై వివక్ష చూపిన బిఆర్ఎస్**

**-మంత్రి శ్రీధర్ బాబుని ఎదుర్కొలేకనే మహిళా అధికారినిపై అక్కసు**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాళేశ్వర త్రివేణి సంగమం వద్ద అత్యంత ఘనంగా రాష్ట్ర ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలను నిర్వహిస్తుంటే దాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సంబంధం లేని విషయాల్లో తలదూర్చి మాట్లాడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. పుష్కరాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరుగుతోందని, ప్రోటోకాల్ వ్యవహారం కూడా ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో పుట్ట మధు జోక్యమేందుకని నిలదీశారు. పుష్కరాల ప్రారంభం సమాచారం పెద్దపల్లి ఎంపీకి కూడా అందించారని, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా మంత్రి శ్రీధర్ బాబు సతీమణి ఐఏఎస్ అధికారిని శైలజా రామయ్యర్ నిబంధనల మేరకు సమాచార సమాచారం ఇచ్చారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబును ఎదుర్కొనే దమ్ములేక మహిళా అధికారిని పట్ల పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే ఆమెకు మధు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయాంలో దళితులను ఎలా ఇబ్బంది పెట్టారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. తమ పార్టీ ఎంపీ ప్రోటోకాల్ విషయంలో బీఆర్ఎస్ నాయకుడు ఎందుకు జోక్యం చేసుకున్నారని, దీని వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో మంథని నియోజకవర్గంలో దళితులపై దాడులు, హత్యలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకుని రాద్ధాంతం చేస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలుపొందారని గుర్తు చేశారు. స్థానికంగా జరిగే కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఎలా ఉంటుందో కూడా రాజకీయ అవగాహన లేకుండా మధు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇంకో సారి తమ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తలదూరిస్తే చూస్తూ ఊరుకోమని, తక్షణమే దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహిద్ సన్నీ, తాజా మాజీ కౌన్సిలర్ నూగిల్లా మల్లయ్య, దీటి బాలరాజ్, బొంకురి అవినాష్, భూతగడ్డల సంపత్, గోదావరిఖని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, మస్రత్, గడ్డం సాయి తదితరులున్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి ఘన స్వాగతం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కాళేశ్వరంలో సరస్వతి పుష్కర సాన్నంకు వెళ్తున్న కేంద్రం హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌కు గోదావరిఖని బస్టాండ్ వద్ద బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి సోమవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారితోపాటు పుష్కర స్నానానికి బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, కోమల మహేష్, పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, కోడూరి రమేష్, మచ్చ విశ్వాస్, తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, పంగ రవి, అందె రాజకుమార్ చారి, పవన్ సాయి, జక్కుల భాస్కర్, పద్మ, మెరుగు శ్రీనివాస్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబి విద్యాలయంలో వేసవి శిబిరం ముగింపు వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో వేసవి శిబిరం ముగింపు వేడుకలు జరిగాయి. ఈ శిబిరంలో హన్మకొండ జిల్లాలోని 9 కేజీబి విద్యాలయాల నుంచి 96 మంది విద్యార్థినులు



పాల్గొన్నారు. విద్యార్థినులకు స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, క్రాఫ్ట్, పెయింటింగ్, డ్యాన్స్, మ్యూజిక్, యోగా, గేమ్స్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు వేడుకలకు జిల్లా విద్యాశాఖ ఉప నియామక అధికారి రాజీవ్, జిల్లా జీసీఈడి సునీత, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ అర్చన, ఇతర అధికారులు హాజరయ్యారు. విద్యార్థినులు తాము రూపొందించిన క్రాఫ్ట్ మెటీరియల్ ను ప్రదర్శించి, డ్యాన్స్, మ్యూజిక్ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ వేసవి శిబిరం ద్వారా విద్యార్థినులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుని, సామర్థ్యాలను వెలికి తీసుకునేందుకు సహకరించినట్లు అధికారులు తెలిపారు.

## కమలాపూర్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

### -- బిఆర్ఎస్ స్కాములకు అలవాటు పడింది
### -- వొడితల ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**
ప్రజల్లో తమకు పెరుగుతున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఓర్వలేక పోతున్నాడని, దాంట్లో భాగంగానే నిరాధారపు ఆరోపణలు చేసి మరోసారి సోషల్ మీడియాలో హైలెట్ కావాలని చూస్తున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్, గూడూరు, భీంపెల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని 36 మంది లబ్దిదారులకు 14,45,000 విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ స్కాములకు అలవాటు పడిందని విమర్శించారు. ఎమ్మెల్సీ గా, విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి డబుల్ బెడ్రూం ఇళ్ల పంచలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలో 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు. బిఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 3500 ఇళ్లు కేటాయించామని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఉపయోగపడే పని చేయడం లేదని విమర్శించారు. చిల్లర ఆరోపణలు చేస్తే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూస్సీ రవీందర్, మార్కెట్ డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పత్తి క్వింటాల్ గరిష్ట ధర రూ. 7,450

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడిపత్తి 68 క్వింటాళ్ల



పత్తిని ఐదు వాహనాలలో రైతులు సోమవారం విక్రయానికి తీసుకువచ్చారు. క్వింటాల్ పత్తి గరిష్ట ధర రూ. 7,450, మోడల్ ధర రూ. 7,400, కనిష్ట ధర రూ. 7,000 పలికిందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు.

## సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

### -- సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
పీడిత ప్రజల ఆదర్శప్రాయుడు, నిరాడంబర జీవి పీడిత వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య



అగ్రవర్ణాలలో పుట్టి తన పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకున్న గొప్ప పోరాట యోధుడు అని, వారి స్ఫూర్తితో వారి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోని పీడిత వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసి ఆదర్శప్రాయంగా నిలిచిన నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అశోక్ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, నాయకులు సిరికొండ మధునయ్య, మారపల్లి కిరణ్, తెడ్ల మహేందర్, చల్ల సాగర్, శ్రీనివాస్, రమేష్, చల్ల కుమార్ లతో పాటు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారుల్లో ధాన్యం ఆరబోసిన రైతులకు నోటీసులు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామం నుండి మామిడాల పల్లి వరకు ప్రధాన రహదారుల్లో ధాన్యం ఆరబోసిన రాశుల మూలంగా ప్రమాదం జరిగిన సంఘటన స్థలాలను సోమవారం శిక్షణ ఎస్ఐ సాయికృష్ణ సందర్శించారు. ప్రజా రవాణా కు అడ్డంగా మారుతున్న రహదారులపై ధాన్యాన్ని ఎండబెట్టడం నిషిద్ధమని స్పష్టం చేస్తూ, 24 గంటల్లో ధాన్యం రాశులను తేసివేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ రైతులకు నోటీసు లు అందజేశారు. అంతేకాకుండా ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయితీ సెక్రటరీ లకు ఈ విషయము పై సమాచారము ఇచ్చి దండోరా వేయించాలని ఆదేశించారు. ఈ నోటీసు ప్రతులను మండల తహశీల్దార్, ఎంపిడిఓ కు సైతం అందజేశామని వివరించారు.



## ట్రైనీ ఎస్ఐ భార్గవ్ పై కేసు నమోదు చేయాలని ఏసిపి కి ఫిర్యాదు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
సైదాపూర్ ట్రైనీ ఎస్ఐ భార్గవ్ చర్యలపై విచారణ జరిపి ఆతని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరుతూ హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ కి దళిత నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత యువకుడు బత్తుల మహేందర్ పై ట్రైని ఎస్ఐ భార్గవ్ దాడి చేసి గాయపరచడమే కాకుండా దూషించాడని



అన్నారు. సంఘటన పూర్వపరాలను విచారణ చేసి అతనిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారపల్లి శ్రీనివాస్, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల సాగర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ. 10వేల ఆర్థిక సహాయం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని పోచమ్మ ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా టిఎల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్న 10,000 రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తడగొండ



గ్రామస్తులు టిఎల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్న కి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీర్వచనాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం రమేష్, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుండ్రపల్లిలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండలం దుండ్రపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వాల పథకాల అర్హత కోసం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసి రైతులకు ఐడి నంబర్ సృష్టించడం జరిగిందని వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణారెడ్డి, నర్సయ్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చునూర్ లో వ్యక్తి అనుమానాస్పద మృతి...

### నాలుగు రోజుల అనంతరం మృతదేహం లభ్యం..
### మృతి పట్ల పలు అనుమానాలు..

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పద గా మృతి చెందినట్లు సోమవారం గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పచ్చునూర్ గ్రామ శివారులోని ఓ గుర్తు తెలియని మృతదేహం పంట పొలాల వద్ద కనిపించడంతో కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఓ గొర్ల కాపరి గ్రామ సరిహద్దులోని ఓ పంట పొలంలో మృతదేహాన్ని కుక్కలు ముఖ భాగాన్ని పీక తింటూ కనిపించగా భయభ్రాంతులకు గురయ్యాడు. వెంటనే గ్రామస్తులకు తెలుపగా సమాచారం మేరకు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు ఆంజనేయులు (45) అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ నుండి కూలి పనిగా ఓ కాంట్రాక్టర్ మేస్త్రి ద్వారా గ్రామానికి గత 20 రోజుల క్రితం వచ్చినట్లు తెలిపారు. మృతునితోపాటు మరో నలుగురు వ్యక్తులు ఘటన స్థలం వద్ద నాలుగు రోజుల క్రితం అక్కడ కనిపించారంటూ స్థానికులు అనుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి జీవన ఉపాధి కోసం కూలి పనిగా వచ్చి పచ్చునూరులో మృతి చెందడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన కరోబార్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ సంజీవ్ తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

## పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
## విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
## అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ ఈ నెల 22.05.2025 నుండి 28.05.2025 వరకు పరీక్షలు ప్రతిరోజు ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులకు 9 గంటల నుండి 12 గంటల వరకు రెండో రెండవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు జరగనున్నాయి విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు ఈ నేపథ్యంలో పరీక్షలకు సంబంధించి వివిధ వివిధ జిల్లా శాఖ అధికారులతో సమన్వయ సమావేశము సోమవారం రోజున జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు పరీక్షల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు వివిధ శాఖల అధికారులు అందించాలని అడిషనల్ కలెక్టర్ ని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ కోరినారు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లా శాఖల అధికారులు తమ సహకారాన్ని కన్వీనర్ కోరినట్లుగా అందించాలని అధికారులను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు విద్యుత్ శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించే విధంగా ఏర్పాటు చేయాలని పరీక్షలు సీసీ కెమెరాల నిఘా నేతృత్వంలో జరగనున్నందున విద్యుత్ సరఫరా ఆటంకం లేకుండా చూడాలని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఏర్పడితే తక్షణమే వారికి చికిత్స ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్ ని ఆదేశించారు ఫైర్ డిపార్ట్మెంట్ ప్రమాదాలు జరగకుండా సంబంధిత కళాశాల యజమాన్యాలకు సూచనలు ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులను సకాలంలో చేరవేసే విధంగా వివిధ డిపో మేనేజర్లకు సూచించాలని జగిత్యాల డిపో మేనేజర్ ను ఆదేశించారు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరీక్షలు నిర్వహించాలని జిల్లా పరీక్షల కమిటీకి సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి అగ్నిమాపక శాఖ అధికారి విద్యుత్ శాఖ ట్రాన్స్కో అధికారి పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారి డిఎంహెచిఓ అధికారి జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# జగిత్యాల జిల్లాలో అక్రమ మైనింగ్ నిలిపివేయాలనికలెక్టర్ కు పిర్యాదు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మెట్ పల్లి కమ్మర్ పల్లి జాతీయ రహదారిపై మేడిపల్లి గ్రామ శివారులో రాత్రింబవళ్లు అక్రమంగా మట్టి తరలిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొందరు లూటీ చేస్తున్న విషయాన్నీ సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ని కలిసి పిర్యాదు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్.. తక్షణమే మైనింగ్ ఆపి ప్రజల సంపదను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా త్వరితగతిన నిర్మాణాలు అయ్యేలా చూడాలని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే అక్రమార్కులు . ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తే కాంగ్రెస్ నాయకులకు లాభం... బీఆర్ఎస్ గెలుస్తే ప్రజలకు లాభమని ముందే చెప్పం అని గుర్తుచేశారు...

# మాదిగ హక్కుల దండోరా జగిత్యాల జిల్లా కన్వీనర్గా మంతెన స్వామి మాదిగ నియామకం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్డీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, మాదిగల సంక్షేమం, హక్కుల సాధన లక్ష ్యంగా జరుగుతున్న ఉద్యమాన్ని మరింత పటిష్ఠం చేయడమే లక్ష ్యంగా జిల్లా కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కన్వీనర్గా ఎండపల్లి మండలం రాజరాంపల్లె గ్రామానికి చెందిన మంతెన స్వామి మాదిగ ని నియమించడమైనట్లు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మాదిగ హక్కుల దండోరా" ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోనుండి రాష్ట్ర స్థాయికి విస్తరించి, మాదిగల హక్కుల సాధనలో సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీని కోసం ప్రతీ జిల్లాలో, మండలాల్లో, నియోజకవర్గాల్లో సమర్థవంతమైన నాయకత్వం ఉండాలని, అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కన్వీనర్గా మంతెన స్వామి మాదిగ గారిని నియమించామని" తెలిపారు. మంతెన స్వామి మాదిగకు శుభాకాంక్షలునూతనంగా నియమితులైన మంతెన స్వామి మాదిగ కి రాష్ట్ర కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆయన మాదిగ సంఘాల మధ్య మంచి సంబంధాలు ఏర్పరచుకొని, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవలతో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఉద్యమ నిబద్ధత, జాతి పట్ల ఉన్న కట్టుబాటు, సుదీర్ఘ అనుభవం నేపథ్యంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలియజేశారు. కమిటీల పునర్నిర్మాణంపై దృష్టిజగిత్యాల జిల్లాలో మాదిగ హక్కుల దండోరా కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, నియోజకవర్గ స్థాయిలో కమిటీలను వేగంగా ఏర్పాటు చేయడం, మండల కమిటీలను క్రియాశీలంగా మలచడం ముఖ్యలక్ష ్యంగా తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. త్వరితగతిన అన్ని మండలాల నుంచి చురుకైన నాయకులను ఎంపిక చేసి కమిటీలను ప్రకటించాలని సూచించారు. ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునూతన కన్వీనర్ మంతెన స్వామి మాదిగ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగే అన్ని ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని, స్థానిక మాదిగ ప్రజల సమస్యలు వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలకు న్యాయమైన వాటా, ప్రాధాన్యం లభించేందుకు జరుగుతున్న శబ్దధ్వని ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నూతన కన్వీనర్పైనే ఉంటుందని తెలిపారు. మాదిగ హక్కుల సాధనలో సంఘటిత కృషికి పిలుపుఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపునిస్తూ, మాదిగల సమస్యలను పరిష్కరించాలంటే అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల నుంచి ఒకటైన శక్తిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. మంతెన స్వామి మాదిగ కి జిల్లా స్థాయి కార్యకలాపాల్లో సహకరించాల్సిందిగా అన్ని మండల కమిటీలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తేనే ఉద్యమ విజయవంతమవుతుందని పేర్కొన్నారు.

# పత్రిక విలేఖరి అరెస్ట్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామానికి చెందిన ఆకుల వెంకటేశం తండ్రి పోచమల్లు వృత్తి సూర్య దినపత్రిక విలేఖరి 40 సంవత్సరాలు అనే వ్యక్తి ఒక మహిళ ప్రభుత్వ ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందున మానసికంగా వేధించడం పట్ల నేను పత్రిక విలేకరిని మీ గురించి పత్రికల్లో తప్పుగా ప్రచారిస్తానని ఆమెను బెదిరించినందుకు పత్రిక విలేకరి అయిన వెంకటేశం పై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అట్టి విషయం తెలుసుకున్న పరారీలో ఉన్న నిందితుడు వెంకటేశంను సోమవారం రోజున కొడిమ్యాల పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

# వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను ఘనంగా పున ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వాసన్ ఐ కేర్ హాస్పిటల్ పేద ప్రజలకు మంచి సేవలాందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. హనుమకొండ లష్కర్ బజార్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూవాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఏ ఎస్ జి ఎంటర్ప్రైజెస్ దేశంలోనే ప్రీమియర్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్ ను పున ప్రారంభం జరుపుకుంటోందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్ల బృందానికి చీఫ్ సర్జన్ !! మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రతన్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అతాధు నిక సౌకరాలతో, అందుబాటు ధరల్లో అందరికీ కంటి సంరక్షణ సేవలను అందించే దిశగా పున ప్రారంభం జరుగుతుందన్నారు. వాసన్ ఐ కేర్, ఏ ఎస్ జి గ్రూప్, భారతదేశం అంతటా 83 నగరాల్లో 176కు పైగా బ్రాంచ్ ఉన్నవని దశాబ్దాలకు పైగా కృషి చేసిన వాసన్, నాణ్యత, విశ్వసనీయత, సంరక్షణతో పాటు ప్రతి ఒకరికిఅందుబాటులో వైద్యం ఇవ్వటానికి సరికొత్త సేవలతో ముందుకు వచ్చిందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1995 96 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పట్టణంలోని సంగీత కన్వెన్షన్ హాల్ లో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులతో ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులను గొప్పవారుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చూపించిన శ్రద్ధ, నేర్పిన క్రమశిక్షణ అంశాలపై మాట్లాడుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ అపూర్వ సమ్మేళనంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతిరావు, ఉపాధ్యాయులు మహేష్, ప్రకాష్, శ్రీనివాస్, సీతారాం, రవీందర్, అలీలతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మే 19*

నేడు రాయపర్తి మండలం, జగన్నాథపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల శంకుస్థాపన లో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశ్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు, గ్రామంలోకి వస్తున్న ఎమ్మెల్యే అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు, పూల గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు, విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ముఖ్య నాయకులు నంగునూరి అశోక్ కుమార్శారద దంపతులు, ఎంమ్మెల్యే యశ్విని ఝాన్సీ రేడ్డి, మరియు నియోజకవర్గ ఇంచార్జ ఝాన్సీ రాజేందర్ రేడ్డి శాలువాలతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరికి నాణ్యమైన విధ్యుత్ అందిచడమే లక్ష ్యంగా!!మరియు హై ఓల్టేజ్ సమస్యను నివారించడానికి గ్రామంలో విధ్యుత్ ఉపకేంద్రాన్ని ఎర్పాటు చేస్తున్నామని ఎంమ్మెల్యే యశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు,